WWW.KALAMNIGHA.COM
# కలం నిఘా
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం 6 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 123, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు ఎప్పుడు?

ఆర్టికల్ 370 రద్దుతో పెరిగిన ఉగ్ర దాడులు
తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఖర్గే డిమాండ్



న్యూఢిల్లీ ఆగస్ట్ 5(నిఘా న్యూస్) జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన -వివరాలు2లో

## ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం

మాజీమంత్రి పేర్ని నాని మండిపాటు



అమరావతి ఆగస్ట్ 5 (నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన రెండు నెలలుగా రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో కూడా -వివరాలు2లో

## పారిపోయిన బంగ్లాదేశ్...

ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా

# ప్రధాని షేక్ హసీనా

హసీనాకు రక్షణపై ప్రధాని అత్యవసర భేటీ

## భారత్‌లోని హిండన్ ఎయిర్ బేస్‌కు చేరిక

- దేశంలో జరిగిన అల్లర్లలో ఇప్పటివరకూ 300 మంది మృతి
- హసీనాతో నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్ అజిత్ దోవల్ భేటీ
- హిండన్ ఎయిర్ బేస్ నుండి సురక్షిత ప్రాంతానికి తరలింపు
- పరిస్థితులను వివరించిన విదేశాంగ మంత్రి జయశంకర్
- హసీనా భారత్ రావడంపై విదేశాంగ మంత్రితో రాహుల్ ఫోన్ సంభాషణ
- బంగ్లాదేశ్ అల్లర్లతో మేఘాలయలో రాత్రి పూట కర్ఫ్యూ విధింపు
- బంగ్లాదేశ్ ప్రయోజనాలను రక్షించేందుకు విపక్షాలు సహకరించాలి

ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్ర్య సమరయోధుల వారసుల కోటా రిజర్వేషన్లపై విద్యార్థుల ఆందోళన



సైన్యం చేతుల్లోకి బంగ్లాదేశ్ పరిపాలన

న్యూఢిల్లీ ఆగస్ట్ 5 (నిఘా న్యూస్) బంగ్లాదేశ్‌లో అల్లర్ల కారణంగా దేశం విడిచిపెట్టి భారత్ చేరుకున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్ అజిత్ దోవల్, భారత మిలటరీ సీనియర్ అధికారులు భేటీ అయ్యారు. హిండన్ ఎయిర్ బేస్‌లో ఉన్న ఆమెకు రక్షణ కల్పించే విషయమై ఆమెతో మాట్లాడారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, భారత నిఘా ఏజెన్సీ సంస్థలు ఆమెను హిండన్ ఎయిర్ బేస్ నుంచి మరింత సురక్షిత ప్రాంతానికి తరలించాలని నిర్ణయించాయి. షేక్ హసీనా ఆశ్రయం కోరుతూ భారత్‌కు రావడంతో భారత విదేశాంగ మంత్రి ఎస్ జయశంకర్ ప్రధాని మోదీని కలిశారు. బంగ్లాదేశ్‌లో తాజా పరిస్థితులను ప్రధానికి ఆయన వివరించారు. అయితే.. షేక్ హసీనాను భారత ప్రధాని మోదీ కలిసి మాట్లాడతారో, లేదో ప్రస్తుతానికైతే స్పష్టత లేదు. షేక్ హసీనా భారత్‌కు రావడంతో విపక్ష నేత రాహుల్ గాంధీ విదేశాంగ మంత్రి జయశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని మోదీ నివాసంలో షేక్ హసీనా భద్రతకు సంబంధించి కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి జయశంకర్, అజిత్ దోవల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రధానితో పాటు ఉన్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా -వివరాలు2లో



## ప్రపంచ కంపెనీలకు...
## హైదరాబాద్ గమ్యస్థానం

హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ కొత్త కేంద్రం

- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్
- దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు
- అమెరికాలో సీఎం రేవంత్‌తో కంపెనీ సిఇవో చర్చలు

హైదరాబాద్ ఆగస్ట్ 5(నిఘా న్యూస్) ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందిన కాగ్నిజెంట్ కంపెనీ తెలంగాణలో భారీ విస్తరణ ప్రణాళికకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఇరవైవేల మంది ఉద్యోగులు ఉండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సిఎస్ శాంతికుమారి కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ -వివరాలు2లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత తప్పదు

ఢిల్లీలో న్యాయ కోవిదులతో బీఆర్ఎస్ బృందం భేటీ
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



2

## దళిత మహిళ కేసులో డిఐతో సహా..
## ఐదుగురు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

హైదరాబాద్ ఆగస్ట్ 5(నిఘా న్యూస్) షాద్‌నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సునీత అనే దళిత మహిళలను హింసించిన కేసులో ఉన్నతాధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ (డీఐ) రామిరెడ్డితోపాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి -వివరాలు2లో



## రుణమాఫీలో కాంగ్రెస్ దొంగ లెక్కలు

45 లక్షల మంది రైతులకు గాను 16లక్షలకే మాఫీ
మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు



2

## స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర

ప్రతీ ఏటా లక్ష మందికి శిక్షణ
హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతాం
ప్రవాసాంధ్రులతో ముఖాముఖిలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్ట్ 5(నిఘా న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పెట్టుబడుల వేటలో భాగంగా ప్రస్తుతంఅమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి న్యూజెర్సీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. స్కిల్ వర్సిటీ ఛైర్మన్‌గా ఆయన రెండు మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర యువతకు నైపుణ్యాలు నేర్పించేలా -వివరాలు2లో



## కలెక్టర్లు ఎంతగా చేస్తే....
# అంతకు రెట్టింపు ప్రోత్సాహం

ఐదేళ్ల విధ్వంసం నుంచి అభివృద్ధివైపు అడుగులు

- అందరం కలిసి నడిస్తేనే అది సాధ్యం
- మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు
- పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- వినూత్న ఆలోచనలతో కలెక్టర్లు ముందుకు రావాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశా నిర్దేశం

అమరావతి ఆగస్ట్ 5(నిఘా న్యూస్) గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలనతో అందరూ నష్టపోయారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బ్రాండ్ ఏపీని దెబ్బతీసేలా గత ఐదేళ్ల పాలన సాగింది. ఒకప్పుడు ఆంధ్రా అధికారులంటే దిల్లీలో ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు చులకన -వివరాలు2లో



## చదువుకున్న వాళ్లందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావు

పరిశ్రమలు పెట్టేందుకు యువత ముందుకు వస్తే అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం ఆగస్ట్ 5(నిఘా న్యూస్) యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకొస్తే రుణాలతో పాటు అన్ని వసతులు కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గంలోని ఎండపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు పనులకు భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిరలో ఏర్పాటవుతున్న ఇండస్ట్రియల్ పార్కు రాష్ట్రానికి రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలనూ ప్రోత్సహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మధిర పట్టణ విస్తరణకు కావాల్సిన బైపాస్ రోడ్లు నిర్మిస్తాం. ఇండస్ట్రియల్ పార్కుకు రూ.44కోట్లు కేటాయించాం. విద్య, వ్యవసాయక, పారిశ్రామిక -వివరాలు2లో

## పాలన ఎలా ఉండకూడదో నిరూపించిన జగన్



2

వ్యవస్థలను ఆటబొమ్మలుగా మార్చిన గత ప్రభుత్వం
గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం
కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సిఎం పవన్

# పారిపోయిన బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా

మొదటి పేజీ తరువాయి



రాజీనామా చేసి సోమవారమే ప్రత్యేక విమానంలో ఢిల్లీలోని హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లోని ప్రస్తుత పరిస్థితిని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ప్రధాని మోదీకి వివరించారు. బంగ్లాదేశ్‌లోని అశాంతి భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో అస్థిరతకు దారితీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ దేశంలో అస్థిరత భారత్‌లోని పలు ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని మాజీ విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ ష్రింగ్లా హెచ్చరించారు. బంగ్లాదేశ్ ప్రయోజనాలను రక్షించడానికి అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఇక బంగ్లాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. బంగ్లాదేశ్‌కు వెళ్లే అన్ని రైళ్లను రద్దు చేసినట్లు భారతీయ రైల్వే అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి బంగ్లాదేశ్ వెళ్ళే ఎయిర్ ఇండియా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లుఎయిర్ ఇండియా ప్రకటించింది. ప్రయాణికులు సహకరించాలని కోరింది. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తత పరిస్థితులు ఉండటంతో అక్కడి భారతీయ జీవిత బీమా సంస్థ తమ కార్యాలయాలను మూసేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఆగస్టు 7 వరకు తమ కార్యాలయాలు మూసేస్తున్నట్లు వెల్లడిరచింది. కాగా.. బంగ్లా ప్రభుత్వం సోమవారం నుంచి ఆగస్టు 7 వరకు దేశవ్యాప్త కర్ఫ్యూ విధించిన విషయం తెలిసిందే. రాజీనామా అనంతరం భారత్‌కి వచ్చిన షేక్ హసీనాకు కేంద్ర ప్రభుత్వం షాకిచ్చినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు తాత్కాలికంగా సహాయం, రక్షణ కల్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ షేక్ హసీనాకు పూర్తి స్థాయిలో ఇక్కడే ఆశ్రయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించినట్లు సమాచారం. నరేంద్ర మోదీ ప్రభుత్వం హసీనాకు రక్షణ కల్పించి, ఆశ్రయం ఇచ్చేందుకు సిద్ధంగా లేదని జాతీయ విరీడియా సంస్థల్లో కథనాలు వస్తున్నాయి. దాంతో షేక్ హసీనా భారత్ నుంచి యూరప్ దేశాలకు వెళ్లున్నారట. ఆమె ఫిన్లాండ్ లేక స్విట్జర్లాండ్‌కి వెళ్తారని వార్తలు వెలువడుతున్నాయి. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు అదుపు తప్పడంతో బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలో మేఘాలయ నైట్ కర్ఫ్యూ విధించింది. యూకే నుంచి అనుమతి వచ్చాక భారత్ నుంచి షేక్ హసీనా అక్కడికి వెళ్లి తలదాచుకోనున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్య సమరయోధుల వారసుల కోటా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా అక్కడి విద్యార్థులు చేస్తున్న ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఈ కోటాను పూర్తిగా రద్దు చేయాలనే డిమాండ్ తో విద్యార్థుల చేస్తున్న ఆందోళనలు హింసాత్మకంగా మారి ఇప్పటివరకూ 300 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. దేశ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిపోయిన పరిస్థితులొచ్చాయి. బంగ్లాదేశ్‌లో పాలన పూర్తిగా సైన్యం చేతుల్లోకి వెళ్లిపోయింది.

# స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర

మొదటి పేజీ తరువాయి



రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్ల లోని బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం గత వారం శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. 17 రకాల కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగ నున్నాయి. ఇకపోతే హైదరాబాద్‌ను ప్రపంచం లోనే అగ్రగామి నగరంగా నిలుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విరీ జన్మభూమి, విరీ దేశంలో విరీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుందని అన్నారు. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగిందని, గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారనని, వచ్చినా నిలబడదని అన్నారని సీఎం చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేనిపోని అపోహలు సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వాళ్లకు ఇప్పటికే బుద్ధి చెప్పామని, అబద్దాల కోరుల మాటలు తప్పని నిరూపిద్దామని , హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా నిలుపుదామని సీఎం పిలుపునిచ్చారు. ప్రవాసులు తమ నైపుణ్యాలు, విరీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారని, ఇకపై తెలంగాణకు సేవలు అందించాలని కోరారు. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్‌తో పాటు, సెవి అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడారు, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాల్గో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్‌తో హైదరాబాద్‌ను తీర్చిదిద్దనున్నామని అన్నారు. ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చూడాలని మనమందరం కష్టపడాలి' అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్లు, హెల్త్‌కేర్, ఆర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత తప్పదు

**న్యూఢిల్లీ ఆగస్ట్ 5(నిఘా న్యూస్)** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఢిల్లీ లోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల బృందం చర్చలు జరిపింది. అటు రాజ్యాంగ నిపుణులతోనూ ఇవ్వాళ పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైంది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై ఢిల్లీలో బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ నిపుణులతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశం అయింది. త్వరలోనే సుప్రీంకోర్టులో పార్టీ తరపున కేసు వేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు. కోర్టు తీర్పు ద్వారా నెల రోజుల్లోనే ఫిరాయింపు నేతల అనర్హత అంశంలో స్పష్టత వస్తుందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారని, తెలంగాణలో ఉప ఎన్నికలు తప్పవని, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజా క్షేత్రంలో బుద్ధి చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. మరోవైపు ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల విషయంలో మణిపూర్‌కు సంబంధించి ఎమ్మెల్యే సహా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు పార్టీ బృందానికి తెలిపారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో సుదీర్ఘకాలం పాటు నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఈ అంశాన్ని నాన్చలేరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపైన స్పీకర్‌కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు సైతం ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం లేదని న్యాయ నిపుణులు తెలిపారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. సుప్రీం కోర్టు తీర్పులతో పాటు న్యాయ కోవిదులు, రాజ్యాంగాన్ని నిపుణులు చెబుతున్న సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెల్యే ల పైన అర్హత వేటు అంశం తేలి పోతుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవని పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజా క్షేత్రంలోనే బుద్ధి చెప్తామన్నారు. ఒకవైపు జాతీయ స్థాయిలో పార్టీ ఫిరాయింపుల పైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. త్వరలోనే కోర్టుల సహాయంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతామన్నారు. రాజ్యాంగ నిపుణులు, న్యాయ కోవిదులతో జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు ఎప్పుడు?

మొదటి పేజీ తరువాయి

గడువు ప్రకారం జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తద్వారా అక్కడి ప్రజలు తమ నాయకులను ఎన్నుకుంటారని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసి, ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్టికల్ 370 రద్దుతో ఆ ప్రాంత ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుందని, తీవ్రవాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని గతంలో మోదీ చెప్పారు. అయితే ప్రస్తుతం ఆయన మాటలకు భిన్నంగా జమ్ములో ఉగ్రదాదులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. 2019 నుంచి ఇప్పటి వరకు 683 ఉగ్రదాడులు చోటుచేసుకున్నాయి. 258 మంది జవాన్లు, 170 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఖర్గే పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని మోదీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి జమ్ములో 25 ఉగ్రదాడులు జరిగాయని 15 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా, 27 మంది గాయపడ్డారని తెలిపారు.

# కలెక్టర్లు ఎంతగా చేస్తే.... అంతకు రెట్టింపు ప్రోత్సాహం

మొదటి పేజీ తరువాయి

భావం కలిగే పరిస్థితిని తీసుకొచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి అధికారులంతా అంకితం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులంతా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. మనం తీసుకునే నిర్ణయాల వల్ల వ్యవస్థలే మారే పరిస్థితి ఉంటుంది. మంచి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది. మనమంతా కష్టపడితే 2047 నాటికి ప్రపంచంలోనే మనం నంబర్ వన్‌గా ఉంటాం. ఈ కలెక్టర్ల సదస్సు చరిత్ర తిరగరాయబోతోంది. ప్రజావేదికలో ఆనాటి సీఎం కలెక్టర్ల సదస్సు పెట్టి కూలగొట్టేశారు. విధ్వంసంతో పాటు పనిచేసే అధికారులను పక్కన బెట్టారు. బ్లాక్ మెయిల్ చేశారు. పేదరిక నిర్మూలనకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమంలో అధికారులు పాల్గొని ప్రజలతో మమేం కావాలని దిశానిర్దేశర చేశారు. పేదరిక నిర్మూలనకు వినూత్న ఆలోచనలతో కలెక్టర్లు ముందుకు రావాలన్నారు. పార్టీ ఆఫీస్‌కి వెళ్లేటపుడు పెద్ద ఎత్తున ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని.. 5వేల ఫిర్యాదుల్లో సగం భూ సమస్యలే ఉన్నాయని చెప్పారు. జగన్ పాలనలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు, అవకతవకలు జరిగాయన్నారు. సర్వే రాళ్లు, పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో వేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచన గతంలో చూశామని వివరించారు. ఇసుక, మైనింగ్ వ్యవహారాల్లో ఇబ్బందులు తొలగించాలని అధికారులకు సీఎం సూచించారు. ఉచిత ఇసుక విధానం అమల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కేవలం ఇసుక తవ్వకం, రవాణాకే ఛార్జీలు వసూలు చేయాలి. రవాణా ఛార్జీలు పెరగకుండా అతి దగ్గరగా ఇసుక రీచ్ పెట్టాలి. ఎప్పటికప్పుడు రవాణా ధర ప్రజలకు తెలియాలి. అధికారులెవరైనా సరైన నిర్ణయం తీసుకోకపోతే వారిని అక్కణ్నుంచి తప్పిస్తా.సచివాలయంలో ఇసుక బుకింగ్ చేస్తే రవాణా ఛార్జీలే చెల్లించేలా ఉండాలి. ఇసుక రీచ్ నుంచి ఇంటి వరకు తక్కువ ఛార్జీతో ఇసుక వచ్చేలా ఉండాలి. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు. సహజ వనరుగా వచ్చిన ఇసుకను ఇష్టానుసారంగా దోపిడీ చేశారు. సుప్రీం కోర్టు చెప్పినా మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. ఇసుక విషయంలో చాలా అక్రమాలు జరిగాయి. వాటిపై సీఐడీ విచారణ చేస్తున్నాం. నిందితులను శిక్షిస్తాం. భూగర్భ జలాలను పెంచుకునేలా మనం ప్రయత్నం చేయాలి. చెక్ డ్యామ్‌లకు మరమ్మతులు చేయాలి. ముందుగా అన్ని రిజర్వాయర్లు, చెరువులను పూర్తిగా నింపండి. గత ప్రభుత్వం గేట్ల మరమ్మతులకు డబ్బులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని చంద్రబాబు అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి భేటీ ఇదే కావడం గమనార్హం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఏపీ విజన్ డాక్యుమెంట్‌ను అక్టోబర్ 2న విడుదల చేస్తామని, కలెక్టర్‌లు ఆఫీసులో మాత్రమే కాకుండా ఫీల్డ్ విజిట్ కూడా చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో అందరూ తెలుసుకోవాలన్నారు. గ్రామంలోకి వెళితే పెద్దపెద్ద సభలు వద్దని, తాను కూడా త్వరలో ఆకస్మిక తనికీలు చేస్తానని చెప్పారు. హైదరాబాద్‌ను అభివృద్ధిని చేసింది ఆఫీసర్లేనని.. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు కాబట్టి మేము విరీతో పనిచేయించాలి. మేమే పనిచేయాలి అంటే కుదరదని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు డ్రైన్లలో ఐఏఎస్ ఆఫీసర్లను దించిన రోజులు కూడా ఉన్నాయన్నారు. తరువాత అంత కఠినంగా తాము పోలేదు. హైదరాబాద్‌ను కూడా విరీరే బిల్డ్ చేశారని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినట్టు కనీస అవసరాలు అందరికి అందించే విషయంలో ఓ క్లారిటీ రావాలన్నారు. వేస్ట్ ఎనర్జీ ప్లాంటులు తెస్తే రెండు అందుబాటులోకి వచ్చాయని అయితే వాటిని డిస్మాంటిల్ చేశారన్నారు. హెడ్ క్వార్టర్‌కు రోడ్లు, కనెక్టివిటీ, పోర్టుల వృద్ధి చేయాలని, వాటితోపాటు టూరిజానికి కూడా ప్రయారిటీ ఇవ్వాలని సూచించారు. ఎంత పెట్టుబడి పెట్టామనేదానికంటే ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయన్నదే ముఖ్యమని, డెమోగ్రాఫిక్స్ మేనేజ్‌మెంట్ చేయడం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లింకింగ్ ఆఫ్ రివర్స్ అనేది మన రాష్ట్రంలో అయినా చేయగలగాలని.. అప్పుడు కరవు రహిత రాష్టాన్ని చూడగలుగుతామని అన్నారు. స్కిల్ సెన్సెస్ ఇదికోర్ ప్రోగ్రాం లాస్ట్‌కు వచ్చేసరికి జిల్లా, మండల లెవల్ జీఎస్‌డీపీ కూడా తీస్తామని, వర్క్ హార్డ్, వర్క్ స్మార్ట్ , థింక్ గ్లోబల్లీ ఉండాలని, కలెక్టర్లు అందరికి చెపుతున్నామని, వారి కెరియర్ బాగుండాలి. వారు ఎంత చేస్తే అంత ఎంకరేజ్ చేస్తాం, ఆల్ ది బెస్ట్ టూ కలెక్టర్స్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఇవాళ జరుగుతున్న కాన్ఫరెన్స్ చరిత్రాత్మకమైన కాన్ఫరెన్స్ అని, చరిత్ర తిరగరాయ బోతోందని అన్నారు. అయిదేళ్లకు ముందు ఇదే కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో అప్పటి ముఖ్యమంత్రి ప్రజావేదికను కూలగొడతానని అన్నారని, గతంలో తాను సీఎం అయినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, అయితే ఇప్పుడు మాత్రం ఆఫీసర్లలో మోరల్ దెబ్బతిన్నదని అన్నారు. ఈ రాష్ట్రానికి బ్రాండ్ ఏపీ దెబ్బతిన్నదని... అధికారుల మనోభవాలను దెబ్బతీసారన్నారు. ఢిల్లీకి ఇక్కడి నుంచి వెళ్లిన వారు కేంద్రంలో, ఆర్‌బీఐలో చాలా కీలకం అయ్యారని.. వరల్డ్ బ్యాంకులో కూడా పనిచేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్న తప్పు జరిగితే దాన్ని సరిచేయెచ్చు, అయితే విధ్వంసం జరిగిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే ఎంతో ప్రయత్నం చేయక తప్పదన్నారు. తాను మొదటి సారి ముఖ్యమంత్రి అయినప్పుడు కరెంటులేని గ్రామాలు ఉన్నాయని ఇప్పుడు డ్రైవర్ లెస్ కార్లు వచ్చేశాయన్నారు. గతంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాక కాంపిటేటివ్ ఎకానివిరీగా పోటీ పడ్డామని.. 2029కి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గట్టిగా పనిచేస్తే 2047 నాటికి మొదటి స్థానంలోకి వెళుతామని పేర్కొన్నారు. మనం గణితంలో ఎంతో ముందున్నామని... బ్రిటిష్ వారు ఇంగ్లీష్‌ను వదిలి పెట్టిపోయారని, ఈ రెండు ఐటికి డెడ్లీ కాంబినేషన్ దాన్ని అందిపుచ్చుకున్నామన్నారు. 1995 హైదరాబాద్‌లో బెస్ట్ ఎకోసిస్టమ్ క్రియేట్ చేయగా.. దాన్ని తరువాత వచ్చిన వారు కొనసాగించారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచంలో అతి ఎక్కువ పెర్ కెపిటా ఇన్ కం సాధించిన వారు ఇండియన్స్ అని.. అందులో 30 శాతం తెలుగువారు ఉన్నారన్నారు. ఈ అయిదేళ్లలో ఎన్నివిధాల ఇబ్బందులు పడ్డామో.. అన్ని విధాలా భాదింపబడ్డామన్నారు. ఎన్నికల్లో పునర్‌నిర్మాణం చేస్తామని పవన్ కళ్యాణ్, తాను హామీ ఇచ్చామని... ఇంకా ఎన్నో సమస్యలు వచ్చాయని తెలిపారు. ఈ రాష్ట్రం దశ దిశను సూచించేదిగా ఈ కలెక్టర్ కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. ప్రజా వేదిక ఉంటే అక్కడ పెట్టేవాళ్లమని, బటయపెట్టడం ఇష్టం లేక ఇక్కడే పెట్టామని చెప్పారు. గత ప్రభుత్వం అయిదేళ్లలో ఒక్కసారి కూడా కలెక్టర్ కాన్ఫరెన్స్ పెట్టలేదంటే ఎంతదారుణమో అర్థం చేసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల నుంచి వస్తున్న సమస్యల్లో 80 శాతం రెవెన్యూ సంబంధిత అంశాలేనని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆ శాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని చెప్పారు. స్వార్థం కోసం గత పాలకులు ఎన్నో అరాచకాలు చేశారన్నారు. అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని తెలిపారు. నిర్వీర్యమైన వ్యవస్థలను చక్కదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రజల హక్కులన్నీ నిర్వీర్యం చేసేలా తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఈనెలలోనే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించబోతున్నట్లు చెప్పారు.

# రుణమాఫీలో కాంగ్రెస్ దొంగ లెక్కలు

**వనపర్తి ఆగస్ట్ 5(నిఘా న్యూస్)** లక్షలోపు రుణం ఉన్న రైతులు గత ప్రభుత్వ హయాంలో 39 లక్షల మంది ఉంటే, ఆ సంఖ్య ఇప్పటికీ పెరిగి 45 లక్షలు అయింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి, రెండు విడతల్లో కలిపి కేవలం 16 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేసింది మరి మిగతా రైతుల రుణమాఫీ సంగతి ఏంటి..? అని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీశారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన మలిదశ ఉద్యమానికి కేంద్ర బిందువు తెలంగాణ వ్యవసాయం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. వ్యవసాయానికి కావాల్సిన సాగునీరు, కరెంట్ ఇచ్చి రైతాంగాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గట్టెక్కించా రని తెలిపారు. వ్యవసాయం విరీద ఆధారపడి బతికే రైతులు గుండె విరీద చేయి వేసుకుని నిద్రపోయే పరిస్థితిని నాటి సీఎం కేసీఆర్ తీసుకొచ్చారు. సహజ వనరుల్కెన భూములను, వాటికి అవసరమైన జలాలు, కరెంట్, పెట్టుబడి వంటి సంపూర్ణ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేశారు కేసీఆర్. దేశంలోని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తెలంగాణ వ్యవసాయాన్ని కీర్తించాయి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కూడా తెలంగాణ వ్యవసాయం గొప్పగా ఉందని ప్రశంసించారు. నేను కలల కన్నట్లు తెలంగాణ వ్యవసాయం ఉందని స్వామినాథన్ అన్నారని నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. ముందేమో రైతు రుణాలు రూ. 40 వేల కోట్లు అని చెప్పి, చివరకు పత్రికా ప్రకటనల్లో రూ. 31 వేల కోట్లు చేశారని అన్నారు. భారతదేశంలోనే తొలిసారి సాహసం చేసి వ్యవసాయాన్ని గట్టెక్కిస్తే వారే పది మందికి ఉపాధి కల్పిస్తారనే మదనపడి తన మేధస్సును కరిగించి తెలంగాణ వ్యవసాయాన్ని బాగు చేశారు కేసీఆర్. అందులో భాగంగానే కేసీఆర్ రైతుల రుణాలను మాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు ప్రవేశపెట్టారు. 39 లక్షల మంది రైతులకు రుణాలు మాఫీ చేశాం. మిగిలిన వారికి ఎన్నికల తర్వాత చేస్తామన్నాం కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా 2 లక్షల రుణమాఫీ డిసెంబర్ 9నాడు చేసి తీరుతామని చెప్పారు. అవసరమైతే రైతులు రుణాలు అర్జంట్‌గా తెచ్చుకోండని నేటి సీఎం రేవంత్ రెడ్డి నాడు చెప్పారు. ముందేమో రైతు రుణాలు రూ. 40 వేల కోట్లు అని చెప్పి, చివరకు పత్రికా ప్రకటనల్లో రూ. 31 వేల కోట్లు అని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 9న రుణాలు మాఫీ చేస్తామని చెప్పి జుల్కె నెలలో కేవలం 6 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. రైతుబీమా వచ్చిన తర్వాత సమిష్టిగా ఉండే కుటుంబాల్లో భూములు పంచుకుని వ్యవసాయం చేశారు. తెలంగాణ సర్కార్ దిగిపోయే నాటికి రైతుబంధు ఖాతాలు 69 లక్షల పైచిలుకు ఉంటే రుణాల తీసుకున్న సంఖ్య 60 లక్షల పైచిలుకు ఉంది. మరి ఈ 60 లక్షల పైచిలుకు రుణాలు పొంది ఉన్న రైతుల్లో 5 ఎకరాల్లోపు భూమి ఉన్న రైతుల సంఖ్య ఎక్కువ. తొంభై రెండున్న శాతం భూమి 5 ఎకరాల్లోపు ఉన్న రైతుల చేతుల్లో ఉంది. విరు చేసిన ఘనకార్యం ఏందన్నట్టు అని నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు.

# పాలన ఎలా ఉండకూడదో నిరూపించిన జగన్

**అమరావతి ఆగస్ట్ 5(నిఘా న్యూస్)** బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆటబొమ్మలాగా మార్చుకుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. పరిపాలన ఎలా ఉండకూడదో గత ఐదేళ్ల పాలనలో చూశామని, జగన్ ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని, వ్యవస్థను బతికించాలంటే అన్ని తట్టుకొని ఆత్మస్థైర్యంతో నిలబడ్డామని వివరించారు. కలెక్టర్ల సదస్సులో పవన్ ప్రసంగించారు. ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకానికి ప్రజాప్రతినిధులు న్యాయం చేయాలన్నారు. ప్రజలకు పాలకులు జవాబుదారీగా ఉండాలని పవన్ కళ్యాణ్ సూచించారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఒకే రోజు ఎపిలో 13, 326 గ్రామ పంచాయతీలను ఉపాధి హావిరీ గ్రామ సభలు నిర్వహిస్తున్నామని వివరించారు. పైలెట్ ప్రాజెక్టుగా తొలుతగా పిఠాపురం నియోజకవర్గంలో చేపడుతామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మంత్రివర్గం కూర్పునకు ముందు అందరూ పవన్ కళ్యాణ్‌కు హోంశాఖ కేటాయిస్తారంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ తాను ఏరికోరి గ్రావిరీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖలను తీసుకోవడం వెనుక ఉద్దేశం ఏమిటో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో బయటపడిరది. గ్రామాల అభివృద్ధి ఎంత అవసరం. పట్టణాలు, నగరాలతో పాటు గ్రామాలను ఏవిధంగా తీర్చిదిద్దాలనే విషయంలో పవన్ కళ్యాణ్ ఫుల్ క్లారిటీతో ఉన్నట్లు ఈ కాన్ఫరెన్స్ ద్వారా తెలిసింది. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి. రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవచ్చో పవన్ కళ్యాణ్ పూసగుచ్చినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాలను ఏ విధంగా ఆదర్శంగా తీర్చిదిద్దాలి. గ్రావిరీణ ఆర్థిక వ్యవస్థను ఎలా బలోపేతం చేయాలనే దానిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. అధికారులు ఏ విధంగా ముందుకెళ్లాలి తాను నిర్వర్తిస్తున్న శాఖలకు సంబంధించిన ప్రాధాన్యతలను తెలిపారు. గతంలో అధికారుల పనితీరు, ప్రభుత్వం ఎలా ఉండాలంటే ఆంధ్రప్రదేశ్ ఓ రోల్ మోడల్‌గా ఉండేదని..కానీ గత ఐదేళ్లు ఎలా ఉండకూడదో అనే దానికి ఆంధ్రప్రదేశ్‌ను ఉదాహరణగా తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఏపీలో పనిచేయాలంటే గతంలో సివిల్ సర్వెంట్ అధికారులు పోటీపడేవారని, గత ఐదేళ్లలో ఏపీలో పనిచేయాలంటూ కొందరు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసే అధికారుల పనితీరుపై తనకు విశ్వాసం ఉందని రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని పవన్ అధికారులకు చెప్పారు. గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసే విషయంలో అధికారులకు కీలక సూచనలు చేశారు. గతంలో ఏ ఒక్కరూ చేయని విధంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని తెలిపారు.

## ప్రపంచ కంపెనీలకు...
# హైదరాబాద్ గమ్యస్థానం

మొదటి పేజీ తరువాయి

అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్ లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈవో ఎస్.రవికుమార్ అన్నారు. హైదరాబాద్ లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్ లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్ ,క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. టి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్‌ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ల్గ÷దరాబాద్ తో పాటు తెలంగాణలోని ఇతర టైర్–2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రముఖ టెక్ కంపెనీలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, ఇక్కడ కొత్త కేంద్రాన్ని స్థాపించాలనే కాగ్నిజెంట్ నిర్ణయం హైదరాబాద్ వృద్ధికి దోహదపడుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

# ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం

మొదటి పేజీ తరువాయి

ఏ రోజు చూడని పోలీసు పోకడలను చూస్తున్నామని విమర్శించారు. బీహార్, యూపీ రాష్ట్రాల్లో ప్రభుత్వ ప్రేరేపిత హింస గతంలో చూశామని అన్నారు. ఏపీలో ఇప్పుడు అదే రాజకీయ ప్రేరేపిత హింస మళ్లీ చూస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన నేతల చేతిలో పోలీసులు అగౌరవం పొందుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ హింసకు సాక్షులుగా నిలుస్తున్నారని అన్నారు. పోలీసుల ముందే హత్యలు జరుగుతున్నాయని అయినా వాళ్లు ఎక్కడా సాక్ష్యం చెప్పరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిగ్గు పడాల్సిన విషయం నంద్యాలలో జరిగిన హత్య అని చెప్పారు. రిటైర్డ్ డీజీపీ,రిటైర్డ్ ఐజీ చేతిలో పోలీసు వ్యవస్థ నడుస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం లా అండ్ ఆర్డర్ లేదని, శాంతి భద్రతలు లేవని విమర్శించారు. 60 రోజులు నిండినా ఇంకా రక్త దాహం తీరలేదని పేర్ని నాని విమర్శలు చేశారు.

# దళిత మహిళ కేసులో డిఐతో సహా.. ఐదుగురు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

మొదటి పేజీ తరువాయి

ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన ఏసీపీ రంగస్వామి తన నివేదికను సీపీకి సమర్పించారు. నివేదిక ఆధారంగా బాధ్యులను గుర్తించి వారిని సస్పెండ్ చేసినట్లు సీపీ వెల్లడిరచారు. షాద్‌నగర్ దళితవాడలో నివసించే నాగేందర్ తన ఇంట్లో 22.5 తులాల బంగారం, రెండు లక్షల నగదు చోరీ అయ్యాయంటూ జుల్కె 24న పట్టణ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయన ఎదురింట్లో భీమయ్య, సునీత (35) దంపతులు నివసిస్తున్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఈ దంపతులపై అనుమానంతో డీఐ రామిరెడ్డి 26వ తేదీన పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. తాము చోరీ చేయలేదని వారు చెప్పడంతో ఇంటికి పంపేశారు. 30వ తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో పోలీసులు మళ్లీ వచ్చి ఠాణాకు తీసుకొచ్చి తీవ్రంగా కొట్టారని బాధిత మహిళ సునీత ఆరోపించారు.

# చదువుకున్న వాళ్లందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావు

మొదటి పేజీ తరువాయి

కేంద్రంగా మధిరను నిలుపుతాం. వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధిచేసుకొని సమగ్రాభివృద్ధి సాధించాలి. గ్రామాల్లో ఉన్నవారు పరిశ్రమల వైపు మళ్లితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహమిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని యువత పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తే రుణాలు ఇప్పిస్తాని, అందుకు తగ్గ వసతులు కల్పిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ డబ్బులు ఎక్కడ పెట్టుబడి పెట్టాలనే ఆలోచన వారికి ఉండదని, అందుకే ప్రభుత్వమే పరిశ్రమలు, వ్యాపారానికి సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టు, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ వసతులు కల్పించి పారిశ్రామిక రంగంలో వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి మధిర నియోజకవర్గంలో పునాది పడిరదన్నారు. ఎప్పుడూ వ్యవసాయం అని ఒకే రంగంపై ఆధారపడితే క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు ఇబ్బందులు పడతామని వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, సేవా రంగాలను అభివృద్ధి చేసుకొని సమగ్ర అభివృద్ధి సాధిస్తే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. గ్రామాల్లో బాగా చదువుకున్న వారు ఉన్నారని అందరికీ ఉద్యోగాలు రావని, గ్రామాల్లో ఉన్నవారు పరిశ్రమల వైపు మళ్ళితే ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇదే దేశ భవిష్యత్తుకు మంచిదని తెలిపారు. గ్రామాల్లో వ్యాపారం చేసేవారు సమాజంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వ్యాపారం చేసేవారు మరింత ముందుకు వెళ్లేందుకు బ్యాంకుల నుంచి సకాలంలో రుణాలు ఇప్పించి వ్యాపారులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మధిరలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం దశాబ్దాల కల అన్నారు. 55 ఎకరాల్లో నిర్మించనున్న పార్కుకు 44 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్




**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటి కప్పుడు పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. స్టేట్ లెవెల్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను, జిల్లా స్థాయిలో పరిష్కారం కానివి ప్రభుత్వ నిర్ణయంపై అదారపడి వుంటే అటువంటి దరఖాస్తులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. సోమవారం ప్రజావాణి మీటింగ్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ సైదులు తో కలిసి వారు దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో 108 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పహాడీషరీఫ్ లో బోనాల ఉత్సవాలు



**పహాడీషరీఫ్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పహాడీషరీఫ్ లో బోనాల ఉత్సవాలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. పోతురాజుల విన్యాసాల మధ్య శివశక్తుల పూనకాలతో ఘనంగా బోనాలు అమ్మవారికి తీశారు. మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

# స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామాల్లో ర్యాలీ



**లోకేశ్వరం, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రాజుర, వట్టోలి, గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఐదు రోజులు నిర్వహించే కార్యక్రమాలను చదివి వినిపించారు.ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో మొక్కలు నాటి మొక్కలను సంరక్షించాలని, వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామస్థులతో ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణ శ్రేయోనిధి కంటి పరీక్షలు

### 35 మందికి నేత్ర చికిత్సలకు ఎంపిక



**శ్రీకాకుళం, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం కస్పా నౌపడలో నారాయణ శ్రేయోనిధి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులచే 119 మందికి కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.సోమవారం కస్పా నౌపడ పంచాయితీ పరిధిలో ఉన్న ప్రజలు ఈ శిబిరానికి తరలివచ్చారు. 119 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు జరిపి,35 మందికి కంటి వైద్య చికిత్స చేయుటకు శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి బస్సులో తరలించారు. ఈ కార్యక్రమం సి.హెచ్.విజయానందరాజు, వైకుంఠరావు,ఎల్. జయకృష్ణా రెడ్డి, ఆర్వీ ఆచారీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.పరిమిళ, డా.నందిని, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో ఆర్డినేటర్ టి.రామారావు, ఆప్తామాలజిస్టు అసిస్టెంట్ టి.శివ ప్రసాద్, స్థానిక పారా మెడికల్ ఆఫీసర్ ఎం.ఆర్.కె.దాసు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీపీ జడ్పీటీసీలకు సన్మానం

### శాలువా కప్పిన జీవన్ లాల్ యువ సేన



**కారేపల్లి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపిపి, ఎంపీటీసీల పదవి కాలం ముగిసిన సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జీవన్ లాల్ యువసేన ఆధ్వర్యంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడొత్ జగన్,మరియు,వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలను సాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీవన్ లాల్ యువసేన నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడొత్ నరేశ్, భూక్య రాంకిషోర్ నాయక్, గుగులోత్ హోరు, ఎంపీటీసీలు పెద్దబోయిన ఉమాశంకర్, ధరావత్ పాండ్య నాయక్, బాణోత్ రమేష్, శివరాత్రి పార్వతి, ధరంసోత్ శంకర్, మూడ్ జ్యోతి, ఆలోత్ ఈశ్వరి బాయి, ధరవత్ అచ్చమ్మ, భూక్య సోని, భూక్య పార్వతి, జడల వసంత, కో ఆప్షన్ ఎండి హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనపై దృష్టి సారించాలి

### పాఠ్యపుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే మామిడి



**శ్రీకాకుళం, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** విద్యార్థులు లక్ష్య సాధనపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. సోమవారం పాతపట్నం నియోజకవర్గం లక్ష్మినర్సుపేట, హిరమండలం, కొత్తూరు,నివగాం మరియు పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమాలలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మామిడి గోవింద రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దానిని సాధించే దిశగా ప్రయత్నం చేస్తూ విద్యపైనే దృష్టి సారించాలని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు విద్యతోనే సమాజ అభివృద్ధి, వ్యక్తిగత వికాసం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతీ ఒక్కరు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. అలా చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత పదవులు అధిరోహించాలని హితవు పలికారు. ప్రభుత్వ విద్యా బలోపేతంలో భాగంగా ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థి దశలో ఇతర విషయాలపై దృష్టి సారించకుండా చదువుపైనే మనసు లగ్నం చేసి తల్లితండ్రుల, ఉపాధ్యాయుల ఆశలను నెరవేర్చాలని కోరారు. చిత్తశుద్ధి, పట్టుదలతో ప్రయత్నించిన వారికి విజయాలు తప్పక సొంతమవుతాయని విద్యార్థి, విద్యార్థినులకు చెప్పారు. విద్యార్థి దశలో ఇంటర్మిడియేట్ ఎంతో కీలకమని,మీరు ఏం సాధించాలనుకుంటున్నారో దానికి ఇక్కడే పునాది పుడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లెక్చరర్లు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేన్సర్ భాదిత చిన్నారికి 55 వేల సాయం

### అభాగ్యులకు అండగా టెక్కలి అభయం సేవా సంఘం



**శ్రీకాకుళం, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా గార మండలం నిజాంబాద్ గ్రామానికి చెందిన దుమ్ము లక్ష్మీనారాయణ, సాయమ్మ దంపతులకు మూడేళ్ల కారుణ్య అనే పాప గలదు. ఇటీవల పాప ఆరోగ్యం క్షీణించడంతో హాస్పిటల్ తీసుకువెళ్ళగా అన్ని పరీక్షలు జరిపి,పాపకు బ్లడ్ కేన్సర్ అని గుండె పగిలే వార్త ఆ తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రస్తుతం పాప వైజాగ్ మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది.వీళ్ళది చాలా నిరుపేద కుటుంబం. మందుల ఖర్చుకి కూడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న టెక్కలి అభయం యువజన సేవా సంఘం వెంటనే స్పందించి పలువురి దాతల ద్వారా సేకరించిన రూ.55 వేలను చిన్నారి వైద్యం కోసం కారుణ్య మేనమామ శివకు సోమవారం అందించినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాస రావు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల చిన్నారి ఆపదలో ఉందని తెలుసుకున్న వెంటనే స్పందించిన ప్రతి ఒక్క దాతకు మా అభయం సేవా సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఆ దేవుని దయతో చిన్నారి వేగంగా కోలుకోవాలని సభ్యులు ప్రార్థించారు. మా అభయం సేవా సంఘం సేవలు అనేవి ఇలా జిల్లా నలుమూలలు వ్యాపించడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు, సెక్రెటరీ లాడి కామేశ్వరరావు, ట్రెజరర్ శ్రీనివాస్ బెహరా, తిరుమల ఫ్యామిలీ మాల్ అధినేత అందవరపు కిషోర్ సంఘ సభ్యులు యన్ సింహాచలం, డి పూర్ణాచారీ, మున్నా, యస్ రాజేష్, అద్దాలు వీరబద్రాచారి, యు. గోవిందరావు, ఎస్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి లేకున్నా రికార్డుల్లో పేరు నమోదు

- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు
- అవినీతి అధికారులతో రైతుకు నష్టం



**తూప్రాన్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల పదో వార్డు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన శివ సత్తయ్య, తండ్రి సాయిలు భూమి సర్వే నెంబర్ 97లో 32 గుంటల భూమి 2004 సంవత్సరంలో కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు పాత పాస్ బుక్కు, రికార్డు ప్రకారం సత్తయ్య పేరు నమోదు కాగా అధికారుల నిర్లక్ష్యంతో కొత్తగా ధరణి ఏర్పాటులో తన పేరు నమోదు కాక పోవడంతో సంవత్సరాల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్న తనకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు భూమి లేకున్నా ఇతరుల రికార్డులో ఎక్కించుకోవడంతోపాటు లక్షల రూపాయలకు ఆ రికార్డును కొంతమంది ఇతరులకు అమ్ముకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు అన్యాయం జరిగిందని తన పేరును రికార్డులో ఎక్కించి తనకు కొత్త పాసుబుక్ మంజూరు చేయాలని తూప్రాన్ ఎమ్మార్వోకు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. భూమి లేకుండా రికార్డు పొంది అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన

### మండల తహశీల్దార్ కు వినతిపత్రం




**శ్రీకాకుళం, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** పాతపట్నం నియోజక వర్గంలో కొత్తూరు మండల కేంద్రంలో ఎస్సీ,ఎస్టీల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వలన తీవ్రమైన అన్యాయం జరుగుతుందని దళిత సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టారు.సోమవారం వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసనగా కొత్తూరు మండల కేంద్రంలో మండల దళిత మహాసభ అధ్యక్షులు టొంపల తిరుపతి రావు, కన్వీనర్ పడాల నాగభూషణం, కోశాధికారి రామకృష్ణ, బహుజన సమాజ్ వాదీ పార్టీ నాయకులు బొడ్డేపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు వడమ శ్రీను, దళిత మహిళా నాయకురాలు త్రినాధమ్మ ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామ అంబేద్కర్ కూడలి వద్ద మానవహారం జరిపి, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని తెలిపారు.అలాగే సుప్రీం కోర్టు తీర్పు వలన మాకు చాలా అన్యాయం జరుగుతుందని భావించి ఈ తీర్పుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీగా దళిత ఉద్యమ నాయకులు స్థానిక కొత్తూరు ఎంఆర్ఓ ఆఫీసు వరకు వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. కొత్తూరు మండల తహసీల్దార్ పాపరావుకు మండల దళిత సంఘం తరపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్లెమ్మ ఆర్ అండ్ ఆర్ కాలనీ సర్పంచ్ పుచ్చ అప్పారావు, దోర్నాన ఎండు నాయుడు, విశాఖ సూరి బాబు, మురపాక శంకర్రావు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పని చేసిన బోడేపూడి



### జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా వీరభద్రం

**వైరా, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వ్యక్తి తన సొంత ప్రయోజనాల కంటే ప్రజల ప్రయోజనాలు మిన్నగా భావించి చివర వరకు ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన మహనీయుడు అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు అని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు 27వ వర్ధంతి తన స్వగృహం గండగలపాడు గ్రామంలో పార్టీ శాఖా కార్యదర్శి గుమ్మా నరసింహారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జన విజ్ఞాన వేదిక ఖమ్మం జిల్లా నాయకులు మల్లేంపాటి వీరభద్రరావు బోడేపూడి స్థూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. బోడిపూడి చిత్ర పటానికి సీనియర్ నాయకులు సంక్రాంతి కృష్ణమూర్తి, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ ఈనాడు ప్రజాప్రతినిధులు అంటే వాళ్ళ సొంతం స్వార్థం కోసం పనిచేస్తున్నారని, ఎలాగైనా ఎన్నికల్లో గెలిస్తే కోట్ల సంపాదించుకోవచ్చునని ప్రజలను అనేక ప్రలోభాలకు లోనుచేసి ఓటు ఒక సరుకుగా మార్చి కొనుగోలు చేసి పరిపాలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ నాయకులు మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, చిత్తారు మురళి, మల్లేంపాటి ప్రసాదరావు, మోటపోతుల చిన్న, ఖాజా కృష్ణ, యనమద్ది రామకృష్ణ, మల్లేంపాటి శకుంతల, పల్లేబోయిన కృష్ణ, ఇమ్మడి సుధీర్, కామినేని రవి, ఇమ్మడి వీరభద్రం, కిన్నెర మోతి, పుచ్చకాయల రామయ్య, దేశభక్తి నర్సింహారావు, వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కారేపల్లి మండల పరిధిలోని పలు ప్రాంతాలలో పనిచేసిన మాజీ ప్రజా ప్రతినిధులను సోమవారం జిల్లా మైనార్టీ సంఘం నాయకులు ఎస్కే గౌసిద్దీన్ సన్మానించారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల మనలను పొందిన ప్రజా ప్రతినిధులను మైనార్టీ సెల్ గౌసిద్దీన్, ఖలీలు ఉల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

*-కారేపల్లి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):*

# చిన్నారులకు జేఈ వ్యాక్సిన్ వేయించాలి



**పహాడిషరీఫ్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** చిన్నారులకు జేఈ వ్యాక్సిన్ ను వేయిస్తే మెదడు వాపు వ్యాధిని అడ్డుకోవచ్చని తప్పనిసరిగా టీకాలు వేయించాలని జలపల్లి మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ మైనారిటీ అధ్యక్షుడు షేక్ అబ్దల్ తెలిపారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో జేఈ వ్యాక్సిన్ ను డాక్టర్లు,ఆశా వర్కర్లతో చిన్నారులకు వేయించే కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 నెలల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలకు మెదడు వ్యాపు వ్యాధులు రాకుండా ఉండాలంటే జేఈ వ్యాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ ప్రభుత్వ డాక్టర్లు తెలిపారని ఆయన తెలిపారు. పిల్లలకు జేఇ వ్యాక్సిన్ ఇప్పించడానికి తల్లిదండ్రులు ఎలాంటి భయాందోళనలు మనసులో పెట్టుకోకూడదన్నారు.

# హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా రమేష్



**ముధోల్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో సోమవారం హిందూ వాహిని ఆధ్వర్యంలో హిందూ ఉత్సవ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రోళ్ల రమేష్, గౌరవ అధ్యక్షులుగా ధర్మపురి సుదర్శన్,ప్రధాన కార్యదర్శిగా పోతన్న యాదవ్, ఉపాధ్యక్షులుగా,తాటివార్ రమేష్,కోరి పోతన్న, రూమొల్లా జీవన్,కోశాధికారీగా సతీష్,సంయుక్త కార్యదర్శిగా దేవచోజీ భూమేష్, మోహన్ యాదవ్, సంజీవ్ ను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులను గ్రామస్తులు సన్మానించారు.

# కొత్తపేటలో తల్లిపాల వారోత్సవం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని కొత్తపేట అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాలు పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి ఇమ్యూన్ సిస్టం పెంచుతాయని, ఎంతో శ్రేష్టమని పిల్లలు ఆరోగ్య వంతులుగా వుంటారని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలింతలకు బ్రెడ్లు, బిస్కెట్స్, పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి చాగణం శైలజ, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు రామ్ ఉమాసింగ్, ప్రమీల ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

# 473వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్



**శ్రీకాకుళం, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** పేదవాడికి పట్టెడన్నం పెట్టి ఆకలితో ఉన్న కడుపును నింపాలన్న కృతనిశ్చయంతో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించిన అన్నక్యాంటీన్ జోరు వానలోనూ కూడా 473వ రోజు కొనసాగుతూనే ఉంది. మండు టెండల్లోనూ, జోరు వానల్లోనూ ఏ రోజు ఆగకుండా నిర్విరామంగా పేదలకి అన్నం పెట్టె కార్యక్రమం కొనసాగిస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్లో నగరంలోని నిరాశ్రయులు, నిరుపేదలు, కూలీలు రూ.5 లు చెల్లించి కడుపారా భోజనాన్ని ఆరగించేవారు. అటు తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నక్యాంటీన్ను నిలుపుదల చేసి పేదవాడి కడుపుపై కొట్టారు. దీంతో కడుపు మండిన పేదవారు తన ఓటుతో వైసీపీని పాతాళానికి తొక్కేశారు. ఎమ్మెల్యే శంకర్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లో కడుపు నింపుకున్న ప్రతి పేదవాడు ఆకలి తీర్చుకుని అన్నదాత సుఖీభవ అంటూ గొండు శంకర్ను దీవిస్తున్నారు. అన్నక్యాంటీన్ నిర్వహణ సోమవారంతో 473 రోజుకు చేరుకుంది.



వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తిలక్ నగర్ శ్రీ శివ శంకర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముస్తాబవుతున్న 22 అడుగుల భారీగణనాథుడి విగ్రహం. ఖైరతాబాద్ పెద్ద గణేష్ తర్వాత తిలక్ నగర్ శ్రీ శివ శంకర యూత్ అసోసియేషన్ వారి వినాయక విగ్రహం రెండవ స్థానంలో ఉంది. అసోసియేషన్ ప్రతినిధులు రెండు నెలల ముందు నుండి తిలక్ నగర్ లో బడా గణేష్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. మూసాపేట్ కు చెందిన ప్రసాద్ ఆధ్వర్యంలో కళాకారులు బడా గణేష్ విగ్రహానికి మెరుగులు దిద్దుతున్నారు.

*-నల్లకుంట, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):*

## అంబర్ పేటలో.. కనుమరుగు కానున్న రెడ్ బిల్డింగ్



**అంబర్ పేట్, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):** అంబర్ పేట నడిబొడ్డులో ప్రసిద్ధిగాంచిన రెడ్ బిల్డింగ్ త్వరలో కనుమరుగు కాబోతుంది. దశాబ్దాల నుండి ల్యాండ్ మార్క్ గా పేరుందినా ఈ రెడ్ బిల్డింగ్ ను భవన యజమాని కూల్చివేసి అక్కడ కొత్త భవనాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాడు. అప్పట్లో ఈ భవనానికి ఇతర భవనాలకు భిన్నంగా ఎర్ర రంగు వేయడంతో రెడ్ బిల్డింగ్ చౌరస్తాగా పేరు వచ్చింది. అయితే ఇక్కడ కొత్తగా భవనం నిర్మించినప్పటికీ రెడ్ బిల్డింగ్ పేరు మాత్రం చిరస్థాయిగా నిలిచిపోనుంది. ఇదిలా ఉండగా రెడ్ బిల్డింగ్ స్థానంలో కొత్త భవనం నిర్మించినప్పటికీ దానికి కూడా ఎర్ర రంగు వేయాలని స్థానికులు కోరారు.-

## సీజనల్ వ్యాధులపై జిహెచ్ఎంసి అవగాహన



**అంబర్ పేట, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):** వైద్య ఆరోగ్యశాఖ, జిహెచ్ఎంసి అంబర్ పేట్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారంఆజాద్ నగర్, బాపునగర్ లలో హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల నివారణ- తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కే.ఎస్.శ్రీనివాస్, ఏవీ ప్రవీణ్ కుమార్, ఎస్.గోవర్ధన్ రెడ్డి ఏఎన్ఎం కవిత, జిహెచ్ఎంసి సూపర్వైజర్ రాఘవేందర్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ జలగం కుటుంబానికి కాంగ్రెస్ నివాళులు



**మౌలాలి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ మాజీ కౌన్సిలర్ జలగం వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. జలగం వెంకటేష్ పార్థివ దేహానికి కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జలగం వెంకటేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి అంజి రెడ్డి సీత రామ్ రెడ్డి రాఘవ రెడ్డి అంజయ్య ఉదయ్ మల్లికార్జున్ నరేందర్ తెలిపారు.

## మొక్కలు నాటిన ఉప్పల్ కార్పొరేటర్



**ఉప్పల్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** కాంక్రీట్ జంగిల్ గా మారిపోతున్న గ్రేటర్ హైదరాబాద్ లో పరిశుభ్రతను గాలి కొదిలేసిన గత ప్రభుత్వాల చేతకాని తనం వల్ల ఎదురువుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకొచ్చిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుతో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ లో మొక్కలు పంపిణీ చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కాలనీ వాసులతో కలిసి మొదలుపెట్టారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపునివ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ చందాన మహంకాళి రాజు సుంకు శేఖర్ రెడ్డి బింగి రాజేష్, ముదిరాజ్ టి ఎస్ హాస్పిటల్ శివా రెడ్డి నవీన్ పండ్ల బాలయ్య బజారు నవీన్ గౌడ్ పోగుల సంజీవ్ రెడ్డి ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి బటికిర్ కుమార్ రంగుల శేఖర్ ముదిరాజ్ ఈగ చక్రధర్ గౌరిగ శివాజీ కాయల సీను అంకాస్ నరేష్, పాల్గొన్నారు.

# కాచిగూడ జూనియర్ కాలేజీలో స్వచ్ఛ దనం-పచ్చదనం

**అంబర్ పేట్, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):** కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, అంబర్ పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే సిబ్బందితో కలిసి కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్కూల్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. స్కూలు,కాలేజీలకు కావాల్సిన వసతులను తన దృష్టికి తీసుకు వస్తే వాటి అమలుకు కృషి చేస్తానన్నారు. కాలేజీ స్కూల్ స్థాయిలో ఫలితాలను మరింతగా మెరుగు పరచాలని, ఫలితాలు సాధించే దిశగా కృషి చేయని సబ్జెక్టు టీచర్లపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం విద్యార్థినీల హాస్టల్ ను కలెక్టర్ సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో కళాశాలకు వాచ్ మెన్ నియమించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా దేవి, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, హిమాయత్ నగర్ ఎంఆర్ఓ సంధ్యారాణి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గురిశెట్టి, ఎమ్మెల్యే కాలేజ



వెంకటేష్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డి.ఒడ్డన్న కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. చిరంజీవి, డిప్యూటీ విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7న.. ఉపకులాల హక్కుల సాధన సమావేశం




### హాజరు కానున్న మంత్రి దామోదర రాజనర్సింహ

**ఉప్పల్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** ఈ నెల 7వ తేదీ బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో హరిత టూరిజం ప్లాజాలో నిర్వహించే సమావేశానికి పెద్ద ఎత్తున హాజరు కావాలని తెలంగాణ 57 ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. సోమవారం ఉప్పల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను ఉప కులాల ఐక్యవేదిక అధ్యక్షులు తూర్పాటి హనుమంతు వెల్లడించారు.స్వాతంత్రం సిద్ధించి 60 సంవత్సరాలు గడిచిన అంబేద్కర్ ఆశాయలను ఎస్సి అన్ని కులాలు పొందలేక పోతున్నారని, తెలంగాణలో 57 ఎస్సి కులాలు ఉన్నప్పటికీ ఎస్సి ఉప కులాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు దాటిన ఎస్సి ఉప కులాలకు విద్య, ఆర్థిక,రాజకీయ ఉద్యోగ రంగాలలో పూర్తిగా వెనకబడి ఉన్నామన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ఉప కులాలపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాదిగ సంఘం అధ్యక్షులు మెడి పాపయ్య హాజరయ్యారు.ఎస్సి ఉపకులాలకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ,జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు పరచాలని, మళ్ళీ కొత్తగా సర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7 న బేగంపేట్ హరిత ప్లాజాలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలతో జరగబోయే ఉప కులాల మీటింగుకు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో హోలియ దాసరి జంగిర్, దక్కరి బాణలు మంగిష్, కర్నే ముత్యాలు మస్తీన్ రాగడి కిష్టయ్య, సంగర మెచే దేవరకొండ రాంరాజ్, డక్కాలి కరిన కంటి రాములమ్మ, బైండ్ల మురళి, చందు, గడ్డం, సంజీవ్,గగన వెంకటస్వామి, తూర్పటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత

### ఉప్పల్ డిసి ఆంజనేయులు

**చిలుకా నగర్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ముఖ్య అతిథిగా పాల్గొని ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులతో కలిసి మొక్కలు నాటారు, సోమవారం నుండి ఐదు రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బస్తీ వాసులు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని నాటిన మొక్కలను ఖచ్చితంగా కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని మనం కాపాడితే పర్యావరణం మనల్ని కాపాడుతుందని ఈరోజు నాటిన ఒక మొక్క రేపు పెద్ద వృక్షమై 100 ఆక్సిజన్ సిలిండర్లకు సమానంగా ఆక్సిజన్ పంచుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ముద్దాం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్ ,బంటి గౌడ్, పాపిరెడ్డి, ఐలేష్ కురుమ,జిహెచ్ఎంసి శానిటేషన్ డిఈ చందన,



సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, హార్టికల్చర్ డి.డి.చంద్రశేఖర్, ఎ ఈ నరసింహారావు, ఎంటమాలజీ ఏఈ.నరేష్ రెడ్డి, సూపర్వైజర్ అజయ్, కమ్యూనిటీ ఆఫీసర్ వాణి దేవి, ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, మాణిక్ ప్రభు, వేణుగోపాల్, జిహెచ్ఎంసి ఆర్ పి లు రాణి రుక్మిణి,సరిత రేణుకా మల్లేశ్వరి జమున, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అవుట్సోర్సింగ్ ఉద్యోగులపై రాజకీయ వేధింపులు ఆపాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి

**కడప, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** సిఐటియు జిల్లా అధ్యక్షులు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట స్కీం వర్కర్లు ఆనిమేటర్లు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను,అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం కార్మికుల పైన రాజకీయ వేధింపులు ఆపాలని ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు చంద్రారెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సిఐటియు జిల్లా అధ్యక్షులు కామననురు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటును స్వాగతిస్తున్నాం ఆ ప్రభుత్వం ఉద్యోగులను తీవ్రమైన వేధింపులు మనోవేదనకు ఆత్మహత్యలకు ప్రేరేపించే విధంగా స్థానిక నాయకుల వేధింపులు ఉన్నాయి ప్రధానంగా గ్రామీణ ఉపాధి హామీల పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లు డ్వాక్రాలో పనిచేసే ఆనిమేటర్లు , ఆర్పీలు ఆశా కార్యకర్తలు మధ్యాహ్నం భోజనం పథకంలో పనిచేస్తున్న వంట మనుషులు అంగన్వాడీలో ఆయాలు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లను వాచ్మెన్లను రాజకీయంగా ఒత్తిడి తీసుకొచ్చి వారి చేత బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారు దీనికి వ్యతిరేకంగా సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ ఆందోళన కార్యక్రమం చేస్తుందన్నారు మన జిల్లాలో 14 మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లను అంగన్వాడీలను కడప కమలాపురం ముద్దనూరు వేంపల్లి చాపాడు తదితర ప్రాంతాల్లో బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారు అన్నారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన




కార్యదర్శి బి లక్ష్మీదేవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్, మున్సిపల్ కార్మికులు, తొలగించోద్దన్నారు. విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు కే సురేంద్ర కుమార్ వచ్చి ఉద్యమానికి సంఘీభావం తెలిపి మీరు చేస్తున్న రాజకీయ వేదింపులు వ్యతిరేకంగా జరుగు పోరాటానికి మేము సంపూర్ణ మద్దతు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపి, తిరుపాల్, సుంకర రవి, కిరణ్ ప్రకాష్, అంజలీదేవి కుసుమావతి, ఉమా,ఆనంద్ కుమార్ నాగరాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతం

### తల్లిపాల విశిష్టతపై కార్పొరేటర్ ప్రసంగం

**హబ్సిగూడ, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్,-8 గాంధీ గిరిజన బస్తీ అంగన్ వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవం, గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన అంగన్వాడీ టీచర్స్ స్వాతి, హెల్పర్స్ మహిళలు పాల్గొన్నారు. కార్పొరేటర్ గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమంలో భాగంగా పండ్లు గాజులు హల్దీ కుంకుమ పూలు గోరింటాకు అందజేసి జాగ్రత్తగా ఆరోగ్యం చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా



కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని గర్భిణీలు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి తల్లిపాలలో క్యాల్షియం అధికంగా ఉంటుందన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, తప్పనిసరిగా బిడ్డలకు తల్లులు పాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలల వరకు ఎలాంటి ద్రవపదార్థాలు త్రాగించవద్దని సూచించి తల్లిపాలు మాత్రమే పట్టాలని తెలిపారు. దీని వల్ల పిల్లలు చురుగ్గా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఎదుగడంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని సూచించారు.



నల్లకుంట డివిజన్ లోని తిలక్ నగర్ గాంధీ స్టాచ్యువద్ద గల బస్తీ దవఖానాను, నరసింహ బస్తి లోని బస్తీ దవఖానాను డివిజన్ కార్పొరేటర్ అమృత సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి కార్పొరేటర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కన్వీనర్ కే.బీ. నర్సింగ్ రావు,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

*-నల్లకుంట, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):*

## పచ్చదనంపై అవగాహన ర్యాలీ



**తూప్రాన్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** పచ్చదనం స్వచ్ఛతనం అనే కార్యక్రమంపై మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ జాతీయ రహదారిపై ర్యాలీగా వెళుతూ పచ్చదనం స్వచ్ఛదనం అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటాలని, నాటిన వాటిని నిర్లక్ష్య పరచక పెంచి పెంపొందించాలని ఇది ప్రతి పౌరుని బాధ్యతని వివరించారు. వాతావరణంలో కాలుష్యం విపరీతంగా పెరిగి పోవడంతో అనేక పెను మార్పులు సంభవిస్తున్నాయని కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంపొందించాలని తెలిపారు. ప్రతి వ్యక్తి తమ తమ వీధుల్లో సూచీ శుభ్రతను పాటించాలని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని ఇంట్లో ఉన్న చెత్త చెదారం చెత్త డబ్బాలో వేసి మున్సిపల్ బండికి అప్పగించాలని ఇలా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా స్వచ్ఛత వైపు నడిస్తే తూప్రాన్ మున్సిపల్ స్వచ్ఛమైన మున్సిపల్ గా ఉంటుందని దోమలు ఈగలు అంతరించిపోతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినావుద్దీన్ మేనేజర్ రఘువరన్, దుర్గయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు, మెప్మా సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఇస్లాంపూర్ లో మొక్కలు నాటిన జడ్పీ సీఈవో



**తూప్రాన్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పి సీఈఓ ఎల్లయ్య పాల్గొని వారి చేతుల మీదుగా మొక్కలు నాటారు. గ్రామంలో ర్యాలీగా వెళ్లి ఇంటి సమీపంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని విస్తృత ప్రచారం చేశారు. యువకులు ఇంటి పరిసర ప్రాంతాలలో బాధ్యతాయుతంగా మొక్కలు నాటి వాటిని పెంచి పరిరక్షించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, స్పెషల్ అధికారి శ్రీకాంత్, ఏపీఓ సంతోష్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ కల్పన, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొని విజయవంతం చేశారు.

## స్వచ్ఛదనం పచ్చదనంను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్లాపూర్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వార్డ్ కార్యాలయం వద్ద మొక్కల పంపిణీ చేసి, అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ లు మొక్కలు నాటారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ప్రజలను, అధికారులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ యు బి డి మేనేజర్ లోకేష్, శ్రావణి, ఏ ఎం హెచ్ ఓ వెంకటరమణ, ఏఎంసి శానవాజ్, ఆనంద్, వార్డ్ ఆఫీసర్ రాజుగౌడ్, మరియు స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపేటలో స్వచ్ఛతనం పచ్చదనం



**నారాయణపేట, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి సంబంధించిన ర్యాలీ అట్టహాసంగా కొనసాగింది. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ర్యాలీని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సెంటర్ చౌక్, పాత బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు కొనసాగింది. అంతకు ముందు ర్యాలీని ప్రారంభించిన స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు.



కేరళ వాయినాడు వరద బాధితుల సహాయర్థం సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి నుండి రూ.17,595 వసూలు చేసి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారికి అందజేసిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కామ్రేడ్ ముత్యాల యాది రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరిసింగ్ నాయక్. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు వేషాల నరసింహ, మధు సైదులు, బిక్షం నర్సింహ్మ, శంకర్, భాను, నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

*–అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):*

## లయన్ సభ్యులకు సేవా పురస్కారాలు



**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 5 (నిఘా న్యూస్):** బాపులపాడు మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్య వైద్యం మొదలయిన విషయాల్లో సేవలు అందించినందుకు గాను హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ కు సేవా పురస్కారాలు లభించాయి. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ కార్యవర్గానికి విజయవాడలో జరిగిన మహదేవ్ అవార్డ్స్ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ శంకర్ గుప్తా పురస్కారాలను అందజేశారు. ఉత్తమ అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు ఉత్తమ కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు, ఉత్తమ కోశాధికారి కల్లేపల్లి నారాయణ రావు ఈ పురస్కారాలను అందుకున్నారు. రీజనల్ చైర్మన్ నందిగం స్వామి, కార్యదర్శిగా అక్కినేని శ్రీనివాస్ పణీంద్రకు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. పురస్కార్ గ్రహీతలను లయన్స్ క్లబ్ సభ్యులు నందూరి శర్మ, తుమ్మల నారాయణరావు, తమిరి రమేష్ తదితరులు అభినందించారు.

## జైస్వాల్ గార్డెన్ లో మొక్కలు నాటిన కాలనీ వాసులు



**గోల్నాక, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):** గోల్నాక జస్వాల్ గార్డెన్ కాలనీలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమంలో జస్వాల్ గార్డెన్ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, డివిజన్ వార్డ్ అడ్మినిస్ట్రేటర్ అధికారి బన్సీలాల్ కాలనీవాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను, మట్టిని తొలగించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ వెంకటయ్య,మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ ప్రసన్నాంజనేయులు, ప్రధాన కార్యదర్శి యాదవ రెడ్డి, దిలీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో పాఠ్య పుస్తకాల పంపిణీ



**అనపర్తి, 5 ఆగస్టు (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం రంగంపేట మండలం రంగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ కళాశాల విద్య ప్రతి ఒక్కరికి అందించాలన్న సదుద్దేశంతో వీలైనన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఉచిత విద్యను అందించడం వల్ల ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నతంగా ఆలోచించి అభివృద్ధి చెందుతారని కూటమి ప్రభుత్వం ఆశిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగంపేట మండలం ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామానికి శవ పేటికను అందజేసిన వీరేశం



**మోత్కూరు, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** మండలంలోని దాచారం గ్రామానికి ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కర్నె జ్యోతివీరేశం ఫ్రీజర్ బాక్స్ ను (శవపేటిక) గ్రామ ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా సోమవారం కర్నే జ్యోతివీరేశం మాట్లాడుతూ దాచారం గ్రామ ప్రజలకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేరుస్తామని, ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురాగలరని, దాచారం గ్రామం అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ మోతిలాల్,మాజీ ఉప సర్పంచ్ మంగపండ్ల ధనమ్మ మల్లయ్య,మాజీ వార్డు సభ్యులు అంతటి సంతు,సంఘ బంధం అధ్యక్షురాలు కంభంపాటి రేణుక, అండెం అనిత, అండెం వెంకట్ రెడ్డి బాల్ రెడ్డి,భీమనబోయిన అవిలయ్య,మర్రి లింగయ్య, తాటిపాముల మహేష్, సూరారం నవీన్,పులిగిల్ల నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పచ్చదనంతో ఆరోగ్యాలు పదిలం



### భారతినగర్ కార్పొరేటర్ సింధు రెడ్డి

**పటాన్ చెరు, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతనం–పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీ బస్ స్టాప్ ప్రాంగణంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ సురేష్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ సింధు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి బస్తీల్లలో/కాలనీలలో ఉన్న చెత్తను తొలగించడం, డ్రైనేజీ వ్యవస్థను శుభ్ర పరచడం, మురికి నీటి గుంతలను తొలిగించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా చేయటమే స్వచ్ఛదనం పచ్చదనం లక్ష్యమన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ డ్రమ్ములు, కూలర్ లలోని నీళ్ళను వారంలో ఒకసారి పూర్తిగా తీసేసి శుభ్రం చేసుకొని వాడుకోవాలని సూచించారు. దీంతో సీజనల్ వ్యాధులు, దోమల నివారణకు సాధ్యమవుతదని చెప్పారు. ఇంట్లోని చెత్తను మోరీల్లో వేయకుండా ఇంటి ముందుకొచ్చే మున్సిపల్ చెత్త బండికి అందచేయాలని కోరారు. అనంతరం బొంబాయ్ కాలనీ కమాన్ దగ్గర నాలలో ఎంటోమోలజీ సిబ్బందితో దోమల లార్వా నివారణ కోసం ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ సురేష్, డీఈ నరేందర్, ఏఈ చంద్రశేఖర్, శానిటేషన్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, ఎంటోమొలజీ ఏఈ శంకర్, యూబిడి సూపర్వైజర్ రాజు, ఎస్ఎఫ్ఏ అనిల్, పి.ఎచ్.సి.డాక్టర్.కల్పన శానిటేషన్ సిబ్బంది, ఎంటోమొలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో శ్రావణ మాసం భక్తుల సందడి

**కోరుట్లఽం, ఆగష్టు 5 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా కోరుట్ల లో శ్రావణమాసం సందర్భంగా పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఈ మాసంలో ప్రతి ఇల్లు భగవన్నామస్మరణతో ఆలయాన్ని తలపిస్తుంది. సనాతన ధర్మంలో (హిందూ) చంద్రమానం ప్రకారం పన్నెండు మాసాల్లో శ్రావణమాసం ఐదవది. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చింది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్ట శిక్షకుడు,శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు ఆయన దేవేరి(భార్య) మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసంగా చెప్పుకుంటారు. మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడం,అటువంటి పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని శ్రీ నగరేశ్వర స్వామి,శ్రీ మహాదేవస్వామి ఆలయాల్లో అర్చకులు చౌదరి దివాకర్ శర్మ,భరద్వాజ శర్మ ఆధ్వర్యంలో భక్తులు ఫల పంచామృతాలతో శివలింగానికి అభిషేకం, పూజలు చేసారు. శ్రీ రామేశ్వర,



నందీశ్వర, శ్రీ మార్కండేయ ఆలయాలు భక్తులతో కలకలలాడాయి. పాత బజార్ లో వున్న శ్రీ రామేశ్వర ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఆలయనిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.

# ప్రతి గ్రామం పచ్చగా ఉండాలి



### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ముస్తాబాద్, ఆగష్టు 5 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ముస్తాబాద్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని కే.కే.మహేందర్‌రెడ్డితోకలిసిజిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా విద్యాలయం పరిశీలించారు. ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా పచ్చగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ముస్తాబాద్ లో కార్యక్రమాన్ని చేపట్టగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. అనంతరం ముస్తాబాద్ కొత్త బస్టాండ్ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం దాకా చేపట్టిన ర్యాలీ లో పాల్గొన్న కలెక్టర్, డీపీఓ వీర బుచ్చయ్య, మహిళా సంఘాల బాధ్యులు, విద్యార్థులు పాల్గొని, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ తిరుపతి శ్రీనివాస్,నర్సింలు, బాల్ రెడ్డి, యువ నాయకులు,మహిళలు, అంగన్వాడి టీచర్లు,ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా అనుమతులు లేకుండా బోర్లు

### వాల్టా చట్టానికి తూట్లు

### ఎండిపోతున్న భూగర్భ జలాలు



**సికింద్రాబాద్, ఆగష్టు 5 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫల్మండి, బౌద్ధ నగర్, మెట్టుగూడలలో డివిజన్లో ఇష్టా రాజ్యాంగ బోర్లు వేయడంతో నీటి ఎద్దడి ఎదురవుతుంది. కనీసం అనుమతులు లేకుండా ఎవరికి వారే పొలాలలో వ్యవసాయానికి ఉపయోగించే 6" ఇంచుల బోర్లను వేసుకోవడంతో భూగర్భ జలాలు అంతరించిపోతున్నాయి. ఈ అనుమతులు లేని బోర్లపై ఎన్ని ఫిర్యాదులు వచ్చిన అధికారులు పట్టించు కోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలలో కొత్త భవనాలు నిర్మించేటప్పుడు బోర్లను వేయడం ఒక ఆనవాయితీగా మారింది. ఇదే ఆసరా తీసుకొని అక్రమ బోర్లు వేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలకు దిగుతున్నారు. ఇలాంటి అక్రమ బోర్లు వేసేటప్పుడు రెవిన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. మెట్టుగూడ డివిజన్లో డిబిఆర్ మిల్ వెనక సందులో ఓ అక్రమ బోరు వేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసిన ఎమ్మార్వో, డిప్యూటీ ఎమ్మార్వో, ఆర్ఐలు సమాచారం ఇచ్చిన స్థలానికి వెళ్లి వివరాలు కనుక్కొని చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిఉంది అయినా అధికారులు పట్టించుకోవడంలేదని విస్తుబోతున్నారు. ఇష్టానుసారంగా ఆరున్నర ఇంచులు బోర్లు 1000 ఫీట్లు వేస్తున్న నీళ్లు రావడం లేదు అంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు రెవెన్యూ అధికారులు ఆక్రమబోర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా వేస్తున్న బోర్ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతుందని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా బోరు వాహనాలను సీజ్ చేయాలని, రెవెన్యూ అధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# పరిసరాలను పరి శుభ్రంగా ఉంచు కోవాలి

### 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత



**కోరుట్ల, ఆగష్టు 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమమని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని మన ఇంటిని మనమే శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి పరిసరాలలో అశుభ్రమైన వస్తువులలో నీరు ఉన్న తొలగించి ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా తొలగించి ప్రతి ఒక్కరూ వారి ఇంటిని స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని దోమల బెడద లేకుండా చేయాలని దోమల ద్వారా డెంగు మలేరియా వంటి విషపూరితమైన జరాలు వస్తాయని అలాంటివి రాకుండా ఉండాలంటే మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు వార్డు ఇంచార్జ్ జగ్గల రమేష్,ఆర్ పి వనిత,అంగన్వాడీ టీచర్ హిమగిరి,ఆశా వర్కర్ అన్నపూర్ణ,నాయకులు మ్యాకల నర్సయ్య,అశోక్ వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పమిడి ముక్కల మండలంలో మండలంలోని లంకపల్లి గ్రామంలో నాయకులు కార్యకర్తలతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. గ్రామంలో ఇటీవల వైస్సార్సీపీ కార్యకర్తలపై జరిగినా దాడులను ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకమని ఇక నుంచైనా ప్రజలకు మంచి చేసే విషయాలపై దృష్టి పెట్టాలని కోరారు. మండలంలోని నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎటువంటి కష్టం వచ్చిన తోడుగా ఉంటానని భరోసా కల్పించారు.

*–పామర్రు, ఆగస్టు 5 (నిఘా న్యూస్):*

## వయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్




**ఖమ్మం, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన కేరళలోని వయినాడ్ ప్రాంతానికి చేయూతగా నిలిచేందుకు సిపిఐ శ్రేణులు రెండు, మూడు రోజులుగా విరాళాలను సేకరిస్తున్నారు. సోమవారం ఖమ్మం రోటరీనగర్, శ్రీనగర్ కాలనీ సహా పలు ప్రాంతాలలో నిధులను సేకరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో ప్రకృతి విపత్తు సంభవించిందని ఎంత మంది మరణించారో ఇప్పటికి లెక్క తేలడం లేదన్నారు. వేలాది మంది నిరాశ్రయుల య్యారని వందలాది మంది అంగవైకల్యం కలిగిందని ఆయన తెలిపారు. ప్రజలు స్పందించి వాయినాడ్ బాధితులకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, నాయకులు ఏనుగు గాంధీ,ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, శివ,నాయక్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురంలో స్వచ్ఛదనం పచ్చదనం



**పెబ్బేరు, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రాకేష్ ఆద్వర్యంలో ప్రారంభించారు. సోమవారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడుతాయని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శివకుమారి, అంగన్వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నోడు ఉపాధ్యక్షుడు దాది రాముడు,గొడుగు పెద్ద ఎల్లస్వామి రాజశేఖర్,రాంపోగు ఆంజనేయులు,బేరికి లక్ష్మణ్, ఆటో బాలస్వామి సంజీవ్ కుమార్,భాపన్ పల్లి రమేష్,దాది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అనాజ్ పూర్ లో స్వచ్ఛదనం- పచ్చదనం ప్రారంభం





**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో మండల తహసిల్దార్ గ్రామ ప్రత్యేక అధికారి రవీందర్ దత్తు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం గాయత్రినగర్ శ్రీ సాయిబాబ మందిరం ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏళ్ల బాల్ రెడ్డి, ఏళ్ల నరేందర్ రెడ్డి, పాలెం శ్రీనివాస్ గౌడ్ ,మాజీ సర్పంచ్ సిలివేరు యాదయ్య తుమ్మలపల్లి భూపాల్ రెడ్డి ,కావలి నరసింహ ముదిరాజ్ బూస కుమార్ ముదిరాజ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి సూరిబాబు, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మర్రి దీపిక

**మేడ్చల్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీలో స్వచ్ఛ ధనం, పచ్ఛధనం 2024 కార్యక్రమాన్ని చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి కమిషనర్ బి.నాగిరెడ్డి తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సంధర్బంగా పాఠశాల విద్యార్థిని, విధ్యార్థులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలతో కలిసి స్వచ్ఛ ధనం, పచ్ఛదనం అవగాహణ ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం, పచ్ఛదనాన్ని పెంపొందించడం ద్వార ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి స్వీకారం చూట్టారని అన్నారు. ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగనున్న స్వచ్ఛ ధనం, పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం, రోజు వారి చెత్త సేకరణ కార్యక్రమం అమలు అయ్యేవిదంగా చూడడం, వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహణ కల్పించడం,పాఠశాలల్లో పారిశుద్ధ్యం, వ్యక్తి గత పరిశుభ్రత, సీజనల్ వ్యాదులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిమాణాల పై వ్యాస



రచన ఫోటీలు నిర్వహించడం, ప్రజలకు అవగాహన కలిగించడం మొదలైన పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వార సీజనల్ వ్యాదులకు గురి కాకుండా వుండవచ్చునని తెలిపారు. వీధులలో రోడ్ల పై చెత్త వేయకుండా ఇంటింటి చెత్త సేకరణ చేసే మున్సిపల్ వాహనాలకు మాత్రమే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్తను అంధించేలా తల్లి తండ్రులకు అవగాహణ కల్పించాలని విధ్యార్థులకు సూచించారు. నీరు నిల్వ ఉండే ప్లాస్టిక్ డబ్బాలు, కూలర్లు, కుండలను ఎప్పటికప్పుడు శుభ్రపరిస్తే ధోమల లర్వ వృద్ధి చెందకుండా అరికట్టవచ్చని పేర్కొన్నారు. వీధి కుక్కల సంఖ్య పెరగుదల ను నియంత్రించడానికి ఏ బి సి నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వీధి కుక్కలకు వీలైనత దూరంగా ఉండడమే ఉత్తమమని విధ్యార్థులకు సూచించారు. స్వచ్ఛదనం, పచ్ఛదనం అవగాహణ ర్యాలీ లో పాల్గొన్న విధ్యార్థులకు, పాఠశాల యాజమాన్యానికి, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చైర్పర్సన్, కమిషనర్ 4 వ వార్డు కిష్టపూర్ లో గల గురుకుల పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ తుడుం గణేష్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ విజయ లక్ష్మీ , టి పి ఎస్ రాధాకృష్ణ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ విజయ లక్ష్మీ,మేనేజర్ శ్రీదేవి, ఇంచార్జ్ సానిటరి ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ జ్ఞానేశ్వర్, పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నరసింహ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బాలరెడ్డి, శేకర్ గౌడ్, సత్యనారాయణ, నరేందర్, బాలరెడ్డి, రాజశేకర్ రెడ్డి ,రామస్వామి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో శ్రావణ మాసం భక్తుల సందడి



**లోకేశ్వరం, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో లోకేశ్వరం శివాలయంలో రాయపూర్ కాండ్లీ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కనకాపూర్ నది ఒడ్డున వెలసిన బ్రహ్మేశ్వరం శివాలయంలో అబ్దుల్లాపూర్ మార్కండేయ స్వామి ఆలయంలో, సోమవారం శ్రావణ మాసం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివాకి అర్చకులు అభిషేకం,హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నిండి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి అమూల్ మాట్లాడుతూ శ్రావణమాసం అంటే అతి పవిత్రమైనదని నెల రోజులపాటు మహిళలు, పెద్దలు ఉపవాస దీక్షలు తీసుకొని ప్రతి సోమ, శనివారాల్లో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామల భక్తులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే పట్లోళ్ల



**నారాయణఖేడ్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గంలో సోమవారం పుర పాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛధనం పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్న సంజీవరెడ్డి ముందుగా పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధికారులు నాయకులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రాంతాన్ని ప్రకృతి వనం చేసే ప్రయత్నం స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం ఆగస్టు 5 నుండి 9 వరకు ఐదు రోజుల కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతం చేయాలని కోరారు. ఇంటింటికి మొక్కలు పంపిణీ తో పాటు అవి మనుగడ సాధించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పరిసరాలు అవగాహన పెంచాలని కోరా.

## ఈ నెల 7న వారాంతపు సంత వేలంపాట



**లోకేశ్వరం, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో ఆగస్ట నుంచి వచ్చే సంవత్సరం మార్చ్ వరకు సంబంధించిన వార సంత వేలంపాట ఈ నెల 7న నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి గంధం వినయ్ సాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు బుధవారం ఉదయం10గంటలకు గ్రామ పంచాయతీలో 10వేలు డిపాజిట్ చేసి వారపు సంత వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

### ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



**భైంసా, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** నియోజకవర్గం లోని సమస్యలు అభివృద్ధిపై అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు కలిసి ఒకరికోకరు సమన్వయంతో పని చేయాలని,విద్య,వైద్యం ఇరిగేషన్, డ్రైనేజీ, సాగునీరు,తాగునీరు సమస్యలను పరిష్కరించాలని, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, చెరువులను కాపాడుతూ ఆధునీకరించాలని,వివిధ సమస్యలపై సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో శ్రావణ మాసం తొలి పూజలు



**కారేపల్లి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలోని సొంత ప్రాంగణ సమీపంలో గల పురాతన శివాలయంలో సోమవారం తొలి శ్రావణమాస పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పూజారి సురేష్ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన భక్తులకు పూజారి సురేష్ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కారేపల్లి మండల కేంద్రంలోని అతి పురాతన శివాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.

# మహిళను చిత్ర హింసలకు గురిచేసిన వారిని డిస్మిస్ చేయాలి

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్



**అడ్డగూడూరు, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత భీమయ్య దంపతులను పోలీసులు దొంగతనం ఆరోపణలపై అదుపులోకి తీసుకుని లాకప్ డెత్ కు కారకులైన పోలీస్ వారిని డిస్మిస్ చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నిండా సంవత్సరం కాక ముందే రాష్ట్రంలో అనేక దారుణాలు ప్రజా వ్యతిరేక సంఘటనలు చూడాల్సి వస్తుందని, ఇంత జరుగుతున్న ప్రభుత్వం స్పందించకుండా ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించకుండా పోలీసు వారిని అడ్డుపెట్టుకొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. లాకప్ డెత్ చెందిన మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రాష్ట్రంలో దళితులపైన జరిగే అక్రమ దాడులు, కేసులపై స్పందించి అట్టి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



### తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, అగస్టు 5 (నిఘా న్యూస్):** జర్నలిస్టు అంటే తనకు ప్రత్యేక అభిమానమని వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఆయన మాట్లాడుతూ చిత్తూరులో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించానన్నారు. తిరుపతిలో కూడా జర్నలిస్టుల కు ఇంటి స్థలాలను కేటాయించడానికి కృషి చేస్తానని తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్ కు అవసరమైన స్థలం కేటాయిస్తేమని గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సురేంద్ర నాథ్ రెడ్డి జర్నలిస్టుల తరపున చేసిన ప్రతిపాదనపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తానని తప్పకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజల పక్షాన నిలబడి వార్తలు అందిస్తున్న భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. టీటీడీ రిటైర్డ్ డిప్యూటీ ఈవో చిన్నంగారి రమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఎక్కడ ఉంటే అక్కడ ప్రజా సమస్యలు ఉండవని చెప్పారు. నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేయడంలో ఆరణి శ్రీనివాసులు ముందు వరుసలో ఉంటారన్నారు. ఈ సందర్భంగా తిరుపతి ప్రెస్ క్లబ్ కార్యవర్గం తరపున ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను శాలువా కప్పి సన్మానించి శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు.

# నలుగురు స్మగ్లర్ల అరెస్టు..



- 12ఎర్రచందనం దుంగలు

### రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం

**తిరుపతి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా వెంకటగిరి సమీపంలో 12 ఎర్రచందనం దుంగలతో పాటు, రెండు మోటారు సైకిళ్లను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు.టాస్క్ ఫోర్సు ఇన్ చార్జీ తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనల మేరకు ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్ టీమ్ స్థానిక అటవీ అధికారుల సహాయంతో సోమవారం వెంకటగిరి ఫారెస్ట్ రేంజి చేరి,డక్కిలి అటవీ ప్రాంతం వైపు,సీసీ కండ్రిగ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. తెల్లవారు జామున వెంకటగిరి హిల్స్ చేరుకోగా, అక్కడ రెండు మోటారు సైకిళ్లతో కొంత మంది వ్యక్తులు కనిపించారు. వారిని సమీపించే సరికి వారు పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు వెంబడించి నలుగురిని పట్టుకోగలిగారు. వారిని వెంకటగిరి మండలానికి చెందిన దండు సురేంద్ర (24), పారవోలు పెంచలయ్య (42), త్రిపురాంతపల్లి వెంకటేష్ (44), రేణిగుంట మండలానికి చెందిన కొల్లంగుంట సురేష్ బాబు (39)లుగా గుర్తించారు. వారి నుంచి దాచి ఉంచిన 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. వీరిని అరెస్టు చేసి, తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు. సీఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

## స్వచ్ఛదనం -పచ్చదనంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఇల్లందు, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలో స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అడిషనల్ కలెక్టర్ డీఎస్పీ చంద్రబాను. మున్సిపల్ కమిషనర్ యాదగిరి కౌన్సిలర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అలాగే వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. తదుపరి కళాశాల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, మున్సిపాలిటీ సిబ్బందితో జగదంబ సెంటర్ నుండి ఆమ్ బజార్ పట్టణ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి ఎదలపల్లి అనసూర్య మండల రాము పట్టణ కాంగ్రెస్ నాయకులు దొడ్డ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** పచ్ఛదనం పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం ప్రారంభించిందని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ గ్రీనరీ పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ, డివిజన్లో పరిధిలో కార్యక్రమం దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బాలాపూర్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** నాదర్ గుల్ లో వి ఎస్ ఆర్ గార్డెన్స్ లో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994-95 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆ విద్యార్థులకు విద్య నేర్పిన ఉపాధ్యాయులతో పాటు ప్రస్తుత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషంగా గడిపారు. తమకు విద్యనందించి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నరసింహాచారి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సత్తయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బ్రహ్మానంద రెడ్డి, కె మహిపాల్ రెడ్డి, డి యాదయ్య, సీ హెచ్ ప్రేమ్ కుమార్, బీ జగన్, వై భిక్షపతి, సీ హెచ్ మంజుల, కె జ్యోతి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై అవగాహన ర్యాలీ




**సిద్ధిపేట, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛందం పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని జప్తి నాచారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రాణి, ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకిరెడ్డిపల్లి నరసయ్య, అంగన్వాడి టీచర్ శ్రీదేవి ఆధ్వర్యంలో చెత్తను తొలగించి మొక్కలు నాటాలని తెలుపుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నరసయ్య మాట్లాడుతూ గ్రామంలో చెత్తను తొలగించి మొక్కలు నాటాలని, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, తాగునీరు కలుషితం కాకుండా చూసుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అంతేకాకుండా వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలని, ప్లాస్టిక్ సంచుల వాడకం తగ్గించాలని కోరారు. గ్రామంలో ప్రజలు తమ ఇంటి పరిసరాల చుట్టూ చెత్తను తొలగించుకున్నట్లయితే సీజనల్ వ్యాధులు మన దారి చేరకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

## కండ్ల కోయలో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి



**మేడ్చల్, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటి 9వ వార్డ్ లో బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగినదని కౌన్సిలర్ సముద్రాల హంస కృష్ణ గౌడ్ తెలిపారు.దాదాపు 30 లక్షల నిధులతో కండ్ల కొయ నల్ల పోచమ్మ గుడి దగ్గర నుండి హైవే లింక్ తో ఉన్న రోడ్డు వాహనదారులకు ప్రయాణికులకు ప్రజలకు సౌకర్యవంతంగా బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశామన్నారు. అదేవిధంగా కండ్లకోయ చుట్టూ ఉన్న రోడ్లన్నీ చక్కగా నిర్మాణం చెంది, రోడ్ల విషయంలో ప్రజల ఇబ్బందులు తొలగించామని తెలియజేశారు. రోడ్ల నిర్మాణంలో సహకరించిన గుండ్ల పోచంపల్లి కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## కాప్రా మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం

### అధ్యక్ష కార్యదర్శులుగా హజారి నర్సయ్య మంగళంపల్లి తిరుపతి



**కాప్రా, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** మున్నూరు కాపు సంఘం తెలంగాణ కాప్రా మండల అధ్యక్ష కార్యదర్శులుగా జవహర్ నగర్ ప్రాంతానికి చెందిన హజారి నర్సయ్య మంగళంపల్లి తిరుపతి లను నియమించారు. వారికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ కుమార్ పటేల్ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా కాప్రా మండల నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాప్రా మండల పరిధిలో మున్నూరు కాపు జాతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మా వంతు శక్తివంచన లేకుండా ప్రయత్నం చేస్తామని ప్రభుత్వం ఏర్పరిచిన కార్పొరేషన్ ద్వారా నిజమైన అర్హులకు పథకాలు అందించడానికి మా పరిధిలోని మున్నూరు కాపు కుటుంబాలకు అవగాహన కల్పిస్తామని సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## విజయవంతంగా స్వచందనం పచ్చదనం



**కాప్రా, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి, మల్లాపూర్ వార్డ్ కార్యాలయం వద్ద స్వచందనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొక్కల పంపిణీ చేసి, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యమని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ యుబిడి మేనేజర్ లోకేష్, శ్రావణి, (ఏఎంహెచ్ఓ) వెంకటరమణ, ఏఎంసి శానవాజ్, ఆనంద్, వార్డ్ ఆఫీసర్ రాజుగౌడ్, స్థానిక నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ తప్పిదాలతోనే భూ సమస్యలు

## ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



**కంగ్టి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** గత ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానాలతోనే రాష్ట్రంలో అనేకమంది రైతులు, సామాన్య ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమంలో భాగంగా కంగ్టి కి విచ్చేసిన ఎమ్మెల్యే మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మండల స్థాయి అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని చౌకన్ పల్లి గ్రామానికి చెందిన రైతు గొల్ల పండరీ తన వారసత్వంగా వచ్చిన 27 ఎకరాల భూమి లో నుండి 4ఎకరాల భూమి ధరణి రాగానే మాయం అయింది అని వాపోయారు. అధికారులు చర్యలు చేపట్టాలి. 9 ఏండ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న, చివరాఖరికి కలెక్టర్కు ఫిర్యాదు చేసిన తన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి వివరాలు సేకరించాలని కంగ్టి మండల తహసీల్దార్ కు ఆదేశించారు. అసలు పట్టాదారులను కాదని అనర్హులకు భూమి పట్టా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని పూర్తి ప్రక్షాళన చేసే విధంగా చర్యలు తీసుకుంది కావున రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, త్వరలోనే భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. గతంలో పటేల్ పట్వారి వ్యవస్థ గ్రామాల్లో ఉన్నప్పటికీ ఇలాంటి భూ సమస్యలు లేవని ఆ వ్యవస్థ రద్దు కావడం ధరణి రావడంతోనే అనేక భూ సమస్యలు పెరిగాయి అన్నారు. త్వరలో కంగ్టి మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూమి వివరాలు తెలియజేయాలని కంగ్టి తహసిల్దార్ కు ఆదేశించారు. అలాగే ప్రతి ఇల్లు, ప్రతి గ్రామం స్వచ్ఛంగా.. పచ్చగా ఉండాలి అన్నారు. అనంతరం ఏపీజీవీబీ బ్యాంకు ను సందర్శించిన ఎమ్మెల్యే మండల కేంద్రంలోని ఏపీవీజీబీ బ్యాంకు ను సందర్శించిన ఎమ్మెల్యే సంజీవ రెడ్డి బ్యాంకు మేనేజర్ కలిసి 2 దాఫల రుణమాఫీ లో రైతుల ఇబ్బందులు పై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం గురించి ఎంత కష్టం ఉన్న భరించి రైతులకు రుణమాఫీ చేసాం అని, కొన్ని చోట్లా రైతులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని నా వద్దకు వస్తున్నారని అన్నారు. ఇక పై ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని బ్యాంకు అధికారులను కోరారు. ప్రజావాణి అనంతరం లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అదేవిధంగా "స్వచ్ఛదనం-పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా గురుకుల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సత్తయ్య యమ్మర్వో విష్ణు సార్ ఎస్ఐ విజయ్ కుమార్ అయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణను అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్



## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**తాండూరు, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని గత టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని టిఆర్ఎస్ ప్రభుత్వం పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత టిఆర్ఎస్ పాలన పై మండిపడ్డారు. 7 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అప్పులకు మిత్తి రూపాయలు చెల్లిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బషీరాబాద్ మండల పరిధిలోని కార్విచేడ్ గ్రామ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో బషీరాబాద్ మండల మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి హాజరైనారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్ చందర్, పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలతో శాలువాలతో వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభమవుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ బషీరాబాద్ మండలం పరిధిలో నిరుపేద ప్రజలు అధికంగా ఉన్నారు. కావున అధిక మొత్తంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల మంజూరు కి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

### తెలుగు విశ్వ విద్యాలయానికి..

# పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలి

## సోమనాథ కళా పీఠం విజ్ఞప్తి



**పాలకుర్తి, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):** తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని ఇటీవల శాసనసభలో ప్రస్తావించింద్రు. తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుంచీ తెలంగాణ వాదులు ఈ విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బలంగా కోరుతున్నరు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకోగలరని పీఠం విశ్వాసం వ్యక్తం చేసింది. సురవరం ప్రతాపరెడ్డి పేరును పాలమూరు విశ్వవిద్యాలయానికి పెట్టవచ్చునని సూచించింది. సాహిత్యాభి మానులు, సబ్బండ వర్గాలు, సమస్త రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి తెలియ చెప్పి తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టించాలని పీఠం పిలుపు నిచ్చింది. సమావేశంలో గౌరవ సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్ రావు, అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మార్గం లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సహాయ కార్యదర్శులు జక్కుల రవీందర్, మామిండ్ల రమేశ్ రాజా,కోశాధికారి రాపాక విజయ్, కార్యవర్గ సభ్యులు గుమ్మడిరాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు, రాపాక రమేశ్, బజ్జూరి వేణుగోపాల్, మేరుగు మధుసూదన్ పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయం పేరు మార్పుపై ఆర్యవైశ్యుల నిరసన



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరును మార్చి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని మండల ఆర్యవైశ్య సంఘం ఖండించింది. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి శంకరరావు మాట్లాడుతూ ఒకరికి సముచిత స్థానం కల్పించాలనే ఆలోచనతో మరొకరిని అవమానించేలా ప్రవర్తించటం సరికాదని, భాషా సంయుక్తరాష్ట్రాల ఏర్పాటు కోసం, ముఖ్యంగా తెలుగు మాట్లాడేవారి ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం ఆమరణ నిరాహార దీక్షచేసిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునేలా ఆ మహనీయుని పేరుని విశ్వవిద్యాలయానికి పెట్టుకుని గౌరవించుకుంటున్నామని, సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణాకు అందించిన సేవలు చిరస్మరణీయమని, కానీ వారిని గౌరవించే క్రమంలో మరొకరి పేరు తొలగించటం భావ్యం కాదన్నారు. ఏదైనా కొత్త ప్రాజెక్టుకు ప్రతాపరెడ్డి పేరును పెట్టి వారిని గౌరవించాలని ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తూ మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వనమా గాంధీ, మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు దారా ప్రవీణ్, వనమా శ్రీను, గోళ్ళ పుల్లారావు, వరప్రసాద్, గుప్తా, రవి, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికీ ఇంకుడు గుంతలు తప్పనిసరి

### గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సమన్వయకర్త ఎం.నవీన్



**హైదరాబాద్, ఆగస్ట్ 5 (నిఘా న్యూస్):** ప్రతీ ఇంటికీ ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించు కోవాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ (జీజీఎఫ్) సమన్వయకర్త ఎం.నవీన్ కోరారు. జలమండలి ఆదేశానుసారం నగరంలో పలు డివిజన్లలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సమన్వయకర్తల బృందం ఇంటింటి సర్వేలో బాగంగా ఇంకుడు గుంతలు లేని ఇంటి యాజమానులకు అడ్వైజరీ నోటీసులు ఇస్తూ తప్పని సరిగా ప్రతీ ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. లేకపోతే భవిష్యత్ లో నీటి ఎద్దాడి ఏర్పడి సమస్త జీవరాశులకు జీవించడం కష్టమని, మానవ మనుగడ నీటిపై ఆధార పడి ఉందని జలం లేనిదే జీవంలేదన్నారు. అందుకే ప్రతి మానవుడు నీటి అవశ్యకతపై అవగాహన పెంచుకోవాలని భూగర్భ జలాల పెంపునకు నడుము బిగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు వై.చైతన్య రెడ్డి, నవీన్, హిందూస్తాన్, కళ్యాణ్, పవన్ పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం, పచ్చదనం విజయవంతం చేద్దాం



**కాప్రా, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి, మల్లాపూర్ వార్డ్ కార్యాలయం వద్ద స్వచందనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొక్కల పంపిణీ చేసి, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యమని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ యుబిడి మేనేజర్ లోకేష్, శ్రావణి, (ఏఎంహెచ్ఓ) వెంకటరమణ, ఏఎంసి శానవాజ్, ఆనంద్, వార్డ్ ఆఫీసర్ రాజుగౌడ్, స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇల్లు ప్రతి వాడ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు సి ఓ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

*-ముస్తాబాద్ ఆగస్టు 5 (నిఘా న్యూస్):*

# ఉచితంగా ఆక్సిజన్ ఫిల్లింగ్ సేవలు




**రవీంద్ర ఆక్సిజన్ ఆధ్వర్యంలో**
**పేదలకు సరఫరా**

**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్ట్ 5(నిఘా న్యూస్):** కోవిడ్ లాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో ఆక్సిజన్ కోసం ప్రజలు పడిన కష్టాలను దృష్టిలో ఉంచుకొని కుంట్లూరు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు ఉచితంగా ఆక్సిజన్ వాయువును ఫిల్లింగ్ చేసి అందజేస్తున్నామని రవీంద్ర ఆక్సిజన్ ప్లాంట్ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ పరిస్థితుల్లో ఆక్సిజన్ దొరకక ప్రజలు పడిన ఇబ్బందులు అన్ని ఇన్ని కావని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుసారంగా జననివాసాలకు అందు బాటులో ఉంటూ మెరుగైన ఆక్సిజన్ వాయువును ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో తాము పది సంవత్సరాలుగా ఆక్సిజన్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు .పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీతో పాటు అబ్దుల్లాపూర్ మెట్ , హయత్ నగర్ తదితర ప్రాంతాలలో నివాసముండే ప్రజలకు ఉచితంగా వైద్య అవసరాల నిమిత్తం ఆక్సిజన్ వాయును అందించాలని తాము నిర్ణయించినట్లు తెలిపారు. ఆక్సిజన్ వాయువు అవసరం ఉన్న రోగి కుటుంబ సభ్యులు రోగి ఆధార్ కార్డుతో పాటు డాక్టర్ సూచించిన మేర ప్రెస్క్రిప్షన్ తోపాటు ఖాళీ సిలిండర్ తెచ్చుకున్న వారికి ఉచితంగా ఆక్సిజన్ ను ఫిల్ చేసి అందజేయనున్నట్లు వివరించారు. కరోనా లాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రానున్న రోజుల్లో ఎటువంటి విపత్తులు వచ్చిన సిద్ధంగా ఉండేందుకు గాను ప్రజలకు మెరుగైన ఆక్సిజన్ అందించేందుకు తమ ప్లాంట్లో అదనంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మరో ట్యాంక్ ఏర్పాటు చేశామని ఈ ప్రక్రియ మరో వారం రోజుల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు. కుంట్లూరు నుంచి తట్టి అన్నారం వెళ్లే దారిలో గల పల్లవి ఇంజనీరింగ్ కళాశాల పక్కనే ఈ ప్లాంట్ ఉంటుందని ఈ అవకాశాన్ని పెద్దఅంబర్ పేట్ , హయత్ నగర్ చుట్టుపక్కల ప్రాంతవాసులు వినియోగించుకోవాలని కోరారు.



## సీసీ కెమెరాలు లేకపోతే పదివేల జరిమానా

**దుఖాణాలలో సీసీ కెమెరాలు అమార్చుకోవాలి**
**బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్**

**భైంసా, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** పట్టణంలో ఏఎస్పీ అవినాష్ కుమార్,పట్టణ సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు దుఖాణాలలో సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలని సోమవారం నోటీసులు జారీ జారీ చేశారు. పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ ప్రకారం కెమెరాలు అమర్చుకోవలని పెట్టుకోవాలని లేని పక్షంలో నోటీస్ ఇచ్చిన రోజునుంచి 15 రోజుల తర్వాత ఐదు వేలు నెల లోపు అమర్చకపోతే 10 వేల జరిమాన విధిస్తామని తెలిపారు.

## అన్య మతస్తుల అక్రమ కేసులుపై... ఏర్పేడు పోలీసు స్టేషన్ ఎదుట బీజేపీ ధర్నా




**శ్రీకాళహస్తి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధిలు భానుప్రకాశ్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు నేతృత్వంలో ఏర్పేడు పోలీస్ స్టేషన్ ఎదుట బీజేపీ కార్యకర్తలు, నేతలతో కలసి భారీ స్థాయిలో ధర్నా నిర్వహించారు. "భారత్ మాతా కీ జై," 'హిందువులపై అన్యమతస్తుల దౌర్జన్యం నశించాలి,' "కాపాడుకుందాం కాపాడుకుందాం హిందువుల ఐక్యత" అని నినాదాలతో బీజేపీ కార్యకర్తలు హోరెత్తించారు. అనంతరం కోలా ఆనంద్, భానుప్రకాశ్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు మీడియాలో మాట్లాడుతూ ఏర్పేడు మండలంలో అన్యమతస్తుల మతమార్పిడి దౌర్జన్యాలు ఎక్కువైనాయని తెలిపారు. వారి ఆగడాలు శృతిమించితే తగిన గుణపాఠం చెబుతామని బీజేపీ నేతలు హెచ్చరించారు. గత మూడు రోజుల క్రితం ఏర్పేడు మండలంలోని మునగలపాలెం గ్రామం నందు గల పెమ్మసాని వెంకట్రామనాయుడు వారి కుటుంబ సభ్యులను క్రిస్టియన్ మతంలో చేరాలని, యేసు నిన్ను రక్షిస్తాడని, మత మార్పిడి జరిగితే మీకు ప్రతి నెల జీతం లాగా డబ్బులు ఇస్తామని ఆశలు చూపిన మారకపోవడంతో అక్రమ కేసులు నమోదు చేయించారని బిజెపి నేతలు ఆరోపించారు. భాదితులైన వెంకట్రామ నాయుడుకి అండగా, హిందూ మత రక్షణలో భాగంగా పోలీసు స్టేషన్ ముందు ధర్నా నిర్వించిన అనంతరం స్థానిక స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరామ శ్రీనివాసుతో కేసుకు సంభందించిన వివరణలు కోరుతూ అన్యమస్తుతలపై తగున్యాయ పరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో జిల్లా స్థాయిలో ధర్నాలు నిర్వహిస్తామని, వెంటనే నాయుడు మీద ఉన్న కేసుని ఉపసంహరణ చేసుకొని, తిరిగి దౌర్జనానికి పాల్పడిన అన్యమతస్తులపై కేసు నమోదు చేయాలని కోలా ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధిలు భాను ప్రకాశ్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్, జిల్లా సెక్రెటరీ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, వరప్రసాద్, కొండేటి గోపాల్, పునగంటి భాస్కర్, మండల అధ్యక్షులు జీపాలెం తేజోవతి, ప్రధాన కార్యదర్శిలు పుణ్యం ఢీల్లీ కుమార్ రెడ్డి, గునకల వెంకట సుబ్బయ్య, జి. దాము రాయలు, కుప్ప ప్రసాద్, జీవి అమర్నాధ్, సొట్ట సుకుమార్, రమేష్, యాదవ్, మెండు బాలగురవయ్య, నరేష్, యుగంధర్, కోలే షణ్ముగం, విజయ కుమార్, మణి, తానికొండ్ల భరత్, సజ్జల హరీష్, వినోద్, ఢీల్లీ, చెంచురెడ్డి, సుధాకర్, నాని, సాయి, సిద్దూ, పవన్, కోలా మురళి తదితరులు పాల్గొన్నారు.

## మిస్ అయిన బాలుడిని... గంటలోపే అప్పగించిన పోలీసులు



**ఉప్పల్, ఆగస్టు 5(నిఘా న్యూస్):** మిస్ అయిన రెండు సంవత్సరాల మైనర్ బాలుడిని గంట వ్యవధిలోనే ఉప్పల్ పోలీసులు కనుక్కొని బాలుడి తల్లికి అప్పగించారు. చాంద్రాయణగుట్ట ఇస్మాయిల్ నగర్ కు చెందిన ఎండి మరియంబి సోమవారం సాయంత్రం ఐదు గంటలకు తన కుమారుడు ఎండి అన్వాష్ (2) రామంతాపూర్ కెసిఆర్ నగర్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ దగ్గర మిస్ అయినట్లు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన ఉప్పల్ పోలీసులు, పెట్రోలింగ్ సిబ్బంది స్థానికుల సహకారంతో గంట వ్యవధిలోని అన్వాష్ కనుక్కొని తల్లి మరియన్ బికి సాయంత్రం 6 గంటలకు సీఐ ఎలక్షన్ రెడ్డి అప్పగించారు. మైనర్ బాలుడు తప్పిపోయిన గంట వ్యవధిలోని కనుక్కొని తల్లిదండ్రులకు అప్పగించడం పట్ల ప్రజలు ఉన్నతాధికారులు ఉప్పల్ పోలీసులకు అభినందనలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే దర్యాప్తు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఇన్స్ పెక్టర్ సుధాకర్‌కు సీపీ అభినందనలు



**మల్కాజిగిరి, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** ఏప్రిల్29 నుండి మే 17వ తేదీ వరకు అమెరికాలోని యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అఫైర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్షిప్ ప్రోగ్రాంలో పాల్గొన్న రాచకొండ పరిధి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎర్రోజు సుధాకర్ ను కమీషనర్ సుధీర్ బాబు అభినందించారు. ప్రపంచాన్ని మరింత సురక్షితమైన ప్రదేశంగా మార్చడంతో పాటు ఇండో పసిఫిక్, దక్షిణ మధ్య ఆసియా ప్రాంతాల్లో దేశాంతర నేరాల నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యల గురించి ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న నూతన అంశాలను రాచకొండ పరిధిలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు.

# రెడ్ల పాలనలో దళితులకు రక్షణ కరువు

- దళిత మహిళా పైన థర్డ్ డిగ్రీ
- సిఐ రామ్ రెడ్డి పై ఎస్సి /ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలి
- హెూం మంత్రిగా దళితుడిని నియమించాలి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**హన్మకొండ, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని సైబరాబాద్ పరిధి షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత భీమయ్య దంపతులను పోలీసులు ఓ దొంగతనం ఆరోపణలపై అదుపులోకి తీసుకున్నారు. పక్కింట్లో నివాసముంటున్న నాగేందర్ అనే వ్యక్తి వీరిపై గత నెల 24వ తేదీన షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో తన 26 తులాల బంగారం రెండు లక్షల రూపాయలు పోయాయని అని పిర్యాదు చేయగా అనుమానంతో దళిత మహిళా పై చెప్పలేని తరహాలో పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షణ మరచి జై భీమ్ సినిమా తరహాలో థర్డ్ డిగ్రీ ప్రయోగించిన షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డితో పాటు రఫీ, మోహన్ లాల్, కరుణాకర్, అఖిలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి, సిఐని అతనికి సహకరించిన పోలీస్ లను అరెస్టు చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించి, శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యాంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ దళిత మహిళా దెబ్బలు తట్టుకోలేక దాహం వేస్తే నీళ్లు తాగించి మరీ కోటింగ్ ఇచ్చుకుంటూ బూటు కాళ్లతో తొక్కి బెల్ట్ లతో చితకబాది నేరం ఒప్పుకోవాలంటూ 13 సంవత్సరాల కన్న కొడుకు జగదీష్ ముందే పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చిన రాత్రి తనను బట్టలు విప్పించి కాళ్ల మధ్యన కర్రలు పెట్టి బూటు కాళ్లతో తొక్కుతూ చీర విప్పించి చెడ్డి తొడిగించడం చితక బాదారని ఆవేదన వ్యక్తం చేశారు. నేరం ఒప్పుకోక పోవడంతో ఆమె కొడుకు జగదీశ్వర్ ను కూడా అరికాళ్ళపై లబ్బర్ బెల్ట్ తో కొట్టడం సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకోవాలన్నారు. దళిత మహిళా కొడుతున్న దెబ్బలకు తాళలేక మూర్చపోయి స్పృహ తప్పిపోగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఫిర్యాదు దారుడితో బాధితురాలి తలకు కాళ్లకు జండ్ బామ్ వ్రాయించి ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటాహుటిన తరలించడం హేయమైన చర్య అన్నారు. థర్డ్ డిగ్రీ ఉపయోగించిన సిఐ, పోలీస్ వారందరిని సస్పెండ్ చేసి జైలుకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, రాజు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ గేట్లు ఎత్తివేత

- పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ
- 16 క్రస్ట్ గేట్లు ఎత్తిన ఎన్ఎస్పి అధికారులు
- ఆనందోత్సాహాలలో ఆయకట్టు రైతులు



**నాగార్జునసాగర్, ఆగస్టు5 (నిఘా న్యూస్):** కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుండటంతోనాగార్జున సాగర్ రిజర్వాయర్ నిండుకుండలా మారింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ కు భారీగా ఇన్ ఫ్లో రావడంతో నీటిమట్టం గణనీయంగా పెరిగింది. దీంతో సోమవారం నాడుసాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన ఎన్.ఎస్.పి.అధికారులు. నాగార్జునసాగర్‌కు భారీగా వరద వస్తున్న నేపథ్యంలో మొదట పది గేట్లను ఎత్తి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. క్రమంగా మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉంది. నాగర్జున సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.కృష్ణ బేసిన్‌లో అన్ని ప్రాజెక్టులు నిండుకుండల్లా కనిపిస్తున్నాయి. ఆల్మట్టి, నారాయణ్‌పూర్ , జూరాల, తుంగభద్ర, శ్రీశైలం. అన్ని ప్రాజెక్టులు నిండుకుండల్లా మారడంతో అక్కడి నుంచి వరద నీరు మొత్తం ఇప్పుడు నాగార్జున సాగర్‌కి వచ్చి చేరుతోంది. దీంతో రెండు ఏళ్ల తర్వాత నాగార్జున సాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తారు. చివరి సారిగా 2022 ఆగస్ట్ 11 న క్రస్ట్‌గేట్లను ఎత్తారు. ఈ సారి వర్షాలు బాగా కురవడం, ఎగువనుంచి వరదనీరు పోటెత్తడంతో, అటు శ్రీశైలం, ఇటు నాగార్జునసాగర్ నిండుకుండల్లా కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సాగర్ ప్రాజెక్టులో సరిగ్గా ఉదయం 11 గంటలకు రెండుగేట్లను ఎత్తి, నీటిని దిగువకు విడుదల చేశారు. సాయంత్రం 6 గంటల వరకు 16 గేట్లు ఐదు ఫీట్లు మీద ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నాగార్జునసాగర్ డ్యాం ఎస్సీ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎడమ కాలువ ద్వారా 9 నుండి 10 వేల క్యూసెక్కుల నీరు వదిలి పాలేరు చెరువులను నింపిన తర్వాత రెండు ఆయకట్టులకు పుష్కలంగా నీరు వస్తుందని దాదాపు నాగార్జునసాగర్ డ్యాం 590 అడుగుల మేరకు చేరుతుందని తెలిపారు. పైన ఉన్న శ్రీశైలం డ్యాంకు భారీ వరద వస్తుండడంతో నాగార్జునసాగర్ డ్యాం కి భారీగా వరద పెరిగినందున ఈఎన్సీ అధికారుల సూచనతో, సోమవారం ఉదయం గేట్లు ఎత్తడం జరిగిందని , పైనుండి వచ్చే వరదను దృష్టిలో ఉంచుకొని విడతల వారీగా 14 గేట్లను ఎత్తి , సాగర్ డ్యాం మీద బరువు పడకుండగా వరద ప్రవాహం అంచనా వేసి వీటిని దిగువకు విడుదల చేస్తామని తెలిపారు. సోమవారం సాయంకాలానికి వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మొత్తం 16గేట్లు ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డ్యాం ఎస్సీ నాగేశ్వరరావు, ఈ.ఈ.మల్లికార్జునరావు, డి.ఈ.శ్రీనివాస్ , జె.ఈ.కృష్ణయ్య , డ్యామ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

# కంజర గ్యాంగ్ దొంగల ముఠా అరెస్టు

- 2.9555 కిలోల అభరణాలు ఓ బ్రీజ కారు స్వాధీనం
- 3 కోట్ల 10 లక్షలు విలువ సొత్తు రికవరి
- పోలీసులకు రివార్డులు ప్రకటించిన జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్



**సంగారెడ్డి, ఆగస్టు 5(నిఘా న్యూస్):** అంతర్ రాష్ట్ర దొంగల ముఠాల జిల్లా పోలీసులు నాక బంధి చేస్తూ సఫలీకృతం అవుతున్నారని జిల్లా ఎస్పీ చెన్నురూ రూపేష్ అన్నారు.సోమవారం జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసు కార్యాలయం ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల చిరగ్ పల్లి పోలీస్టేషన్ పరిధిలో జులై 26వ తేదీ మధ్య రాత్రి కోహినూర్ దాబా వద్ద ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు ఉన్న ప్రయాణికులు భోజనం కోసం దిగారు.ఆ సమయంలో ఆగి ఉన్న బస్సులో నగల వ్యాపారి బ్యాగ్ గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితుల పిర్యాదు మేరకు జహీరాబాద్ డిఎస్పీ శ్రీ రామ్ మోహన్ రెడ్డి అధ్వర్యంలో స్పెషల్ టిమ్ ఏర్పాటు చేసి గాలిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 4 వ తేదిన అర్ధ రాత్రి బర్దిపాడ్ జాతీయ రహదారి 65పై ముమ్మర తనిఖీలు పోలిసులు చేపట్టారన్నారు. ఆ సమయంలో ఓ బ్రీజా కారు సి జీ 04 హెచ్ డి 9765 డ్రైవర్ అనుమానాస్పదంగా వస్తుండాగా ఆ కారును ఆపి తనిఖి చేశారని,అందులో నల్గురు వ్యక్తులు ఉన్నారని వారిని క్రిందకు దింపి విచారిస్తుండగా పారిపోయే ప్రయత్నం చేశారు. అందులో ఒక వ్యక్తిని పోలీసులు పట్టుకొని విచారించారు. మధ్యప్రదేశ్ కంజర ఖర్వ దొంగలు గ్యాంగ్ గుర్తించడం జరిగిందన్నారు. వారి నుంచి 3.10 కోట్ల విలువ గల 2.955 కిలోల బంగారు ఆభరణాలు, బ్రీజ కారు స్వాధీనం చేసుకొన్నారని పేర్కొన్నారు. నిందితుల్లో మాసూమ్ అలియాస్ ముస్తాక్ ఖాన్ (40) పారిపోయిన వారిలో అష్రాఫ్, ఫెరోజ్, సాజిద్ లున్నారన్నారు. ఈ నలుగురు వ్యక్తులు దేశవ్యాప్తంగా హైవే దాభా హెూటల్స్ వద్ద ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సులను టార్గెట్ గా చేసుకొని దొంగతనాలకు పాల్పడతున్నారని పేర్కొన్నారు. వారం రోజుల క్రితం చిరాగ్ పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో గల కోహినూర్ ధాభా హెూటల్ వద్ద ఆగి ఉన్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో నుండి బంగారు ఆభరణాలు దొంగతనం చేశామని తెలిపారన్నారు, బ్రీజ కారులో చోరీ చేసిన ఉన్న బ్యాగులో గల 3 కిలోల బంగారు ఆభరణాలు తీసి చూపించారని పేర్కొన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో మరో దొనగతనం చేసి మొత్తం బంగారం హైదరాబాద్ లో అమ్ముకుందామని ప్లాన్ వేశారన్నారు. అందుకే మధ్య ప్రదేశ్ నుండి బయలుదేరి జహీరాబాద్ వైపు వస్తుండగా బర్ది పాడ్ చౌరస్తాలో పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. వారు దొగలించిన బంగారు ఆభరణాలను తూకం వేయించగా మొత్తం 2.955 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నవని తెలిపారు.బంగారం విలువ 3 కోట్ల 10 లక్షలు కలిగి ఉన్నవని తెలిపారు. ఈ కేసు డిటెక్ట్ చేయడంలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి, నగదు రివార్డ్ అందా జేశారు.ఈ కార్యక్రమంలో అదనపు. ఎస్పీ ఎ. సంజీవరావ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, జహీరాబాద్ టౌన్ సి.ఐ. శివలింగం, మల్లేశం ఇన్స్పెక్టర్ సిసియస్, శ్రీకాంత్ ఎస్.ఐ. సిసియస్., చిరాగ్ పల్లి ఎస్ఐ. రాజేందర్ రెడ్డి, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ. ప్రసాద్ రావ్, హద్నూర్ ఎస్ఐ రామనాయుడు, సిసియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నం చల్లగా ఉందన్నందుకు... హెూటల్ నిర్వాహకుల దాడి

**ఒకరి పరిస్థితి విషమం, ఐదుగురికి తీవ్ర గాయాలు**
**బాధితులను పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్**






**పటాన్‌చెరు, ఆగస్టు 5 (నిఘా న్యూస్):** ఓ రెస్టారెంట్ నిర్వాహకులు కస్టమర్లపై రెచ్చిపోయారు. భోజనం చల్లారిందని కస్టమర్లు చెప్పడంతో వారిపై రెస్టారెంట్ నిర్వాహకులు దాడికి దిగారు. కస్టమర్లకు, నిర్వాహకులకు జరిగిన చిన్నపాటి వివాదం హత్యాయత్నం వరకు వెళ్ళింది. ఈ సంఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ శివారులో ఉన్న పట్నం హైవే రెస్టారెంట్లో భోజనం చేసేందుకు లక్డారం గ్రామానికి చెందిన కొంత మంది వెళ్లారు. హెూటల్లో చినిగిపోయిన ఇస్తరాకులు ఇచ్చారని, ఆహారం చల్లారిపోయిందని సర్వర్ తో గొడవపడ్డారు. కుర్చీలు సైతం విరగొట్టారు. దీంతో రుద్రారం గ్రామానికి చెందిన వంశీతో పాటు హెూటల్ నిర్వాహకులు దాదాపు 15 మందికిపైగా వచ్చి లక్డారం గ్రామస్తులపై కట్టెలతో, రాడులతో దాడి చేసి హత్యాయత్నానికి దిగారు. ఈ దాడిలో లక్డారం గ్రామానికి చెందిన మాణిక్ రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా మారింది. అలాగే గోవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, నరసింహ గౌడ్, రాజిరెడ్డిలకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన స్థలాన్ని సీఐ ప్రవీణ్ రెడ్డి సిబ్బందితో కలిసి పరిశీలించి వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### బాధితులను పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్

పట్నం హైవే హెూటల్ వద్ద గొడవ జరుగుతున్న విషయం తెలిసి అక్కడికి వెళ్లి ఆపడానికి ప్రయత్నించిన మాజీ సర్పంచ్ రాజిరెడ్డిపై రెస్టారెంట్ నిర్వాహకులు దాడి చేశారు. తీవ్ర గాయాలైన రాజిరెడ్డి, వారి సోదరులను బీరంగూడ వద్ద ఉన్న పానాసియా మెరిడియన్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ విషయంపై పటాన్ చెరు పోలీసు అధికారులతో కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. తక్షణమే రెస్టారెంట్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

## కాలం చెల్లిన కూలింగ్ టవర్లు కూల్చివేత

**కేటీపీఎస్ లోని 8 టవర్లను జెన్ కో అధికారులు కూల్చివేత**



**పాల్వంచ, ఆగస్టు 8 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్)లోని 8 టవర్లను టీఎస్ జెన్ కో అధికారులు సోమవారం కూల్చివేశారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కర్మాగారంకు చెందిన మొత్తం 8 టవర్లను రెండు దశల్లో కూల్చివేశారు.ముందు నాలుగు టవర్లు కూల్చిన అధికారులు తర్వాత మరో నాలుగింటిని కూడా ఒకేసారి కూల్చేశారు.'ఓ అండ్ ఎం' ఫ్యాక్టరీ మూతపడటంతో ఆ ప్రాంతాన్ని ఉపయోగించుకోవాలన్న ఉద్దేశంతో వాటిని కూల్చివేయాలని కేటీపీఎస్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. కాగా రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ కు చెందిన ఎగ్జిక్యూట్ అనే ప్రైవేట్ సంస్థ ఈ టవర్ల కూల్చివేత ప్రక్రియను నిర్వహించింది. మొత్తం 30 మంది సిబ్బంది నెలరోజుల పాటు ఈ టవర్ల కూల్చివేత కోసం సన్నాహాలు చేశారు.

ఇంప్లోషర్ అనే టెక్నాలజీ ద్వారా ఈ టవర్లను కూల్చివేశారు. తొలుత అధికారులు ఎ స్టేషన్లోని 102మీటర్ల ఎత్తు కలిగిన 4 టవర్లను కూల్చివేయగా ఆ తర్వాత 115మీటర్ల ఎత్తున్న మరో నాలుగు టవర్లను నేలమట్టం చేశారు.అయితే టవర్ల కూల్చివేత ప్లాంట్ నుంచి విద్యుత్ సరఫరా చేసే లైన్లలో రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.కాగా ఈ థర్మల్ పవర్ స్టేషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి విద్యుత్ ను అందించిన విషయం తెలిసిందే.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com